ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -138 | పేజీలు - 8 | వెల - 03/- | ఆదివారం 31 ఆగస్టు 2025



# రాయలసీమ మళ్లీ రతనాలసీమ

## కుప్పం బ్రాంచ్ కెనాల్‌కు కృష్ణా జలాలు విడుదల.. జలహారతి

### రాయలసీమకు నీళ్లు వస్తే వైసీపీ వాళ్లు జీర్ణించుకోలేకపోతున్నారు: సీఎం చంద్రబాబు

**పోలవరం-బనకచర్ల అనుసంధానంతో కరవుకు శాశ్వత పరిష్కారం చూపుతామని హామీ**

**'స్త్రీ శక్తి'తో ఇబ్బంది పడుతున్న ఆటో డ్రైవర్లను ఆదుకుంటామని భరోసా**

**ఎనిమిది సార్లు గెలిపించిన కుప్పం ప్రజల రుణం తీర్చుకుంటానని ఉద్వేగం**



**కుప్పం ఆగస్టు 30 రిపబ్లిక్ న్యూస్** :రాయలసీమను రతనాలసీమగా చేసే బాధ్యత తనదని ముందే చెప్పానని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రతి చెరువుకు నీళ్లిచ్చే బాధ్యత నాది. పలమనేరు, కుప్పం నియోజకవర్గాల్లో 110 చెరువులకు నీళ్లిచ్చే అవకాశం ఉంది. కుప్పంలో 520 చెరువులు ఉన్నాయి. గొలుసుకట్టు- చెరువులు ఉన్నాయి. మిగతా2లో...

## యుద్ధాన్ని ఆపి శాంతిని స్థాపించండి

- ప్రధాని మోదీకి జెలెన్స్కీ ఫోన్..!


2లో

# దసరా తర్వాత 'త్రిశూల్'

కూటమి 15 ఏళ్లు కొనసాగాలి...

జనసేన భవిష్యత్ కార్యాచరణ ప్రకటించిన పవన్!



2లో



## సెప్టెంబర్ 18 నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు

**అమరావతి, ఆగస్టు 30 రిపబ్లిక్ న్యూస్** ఏపీ అసెంబ్లీ సమావేశాలకు ముహూర్తం ఖరారైంది. సెప్టెంబర్ 18వ తేదీ నుంచి అసెంబ్లీ సమావేశాలు జరగనున్నాయి. దీనికి సంబం ధించిన వివరాలను అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు వెల్లడించారు. ఇక మహిళా ఎమ్మెల్యేలకు సెప్టెంబర్ 14, 15వ తేదీల్లో ప్రత్యేక మిగతా2లో...

# స్థానిక ఎన్నికల నిర్వహణకు గ్రీన్ సిగ్నల్



## తెలంగాణ కేబినెట్ నిర్ణయం

### రిజర్వేషన్ల పరిమితిని ఎత్తివేయాలని తీర్మానం

### ఎమ్మెల్సీలుగా కోదండరామ్, అజారుద్దీనల పేర్లు సిఫార్సు



**హైదరాబాద్ ఆగస్టు 30 రిపబ్లిక్ న్యూస్** తెలంగా ణ కేబినెట్ సంచలన నిర్ణయం తీసుకుంది. రిజర్వేషన్ల పరిమితిని ఎత్తివేయాలని నిర్ణయించింది. పంచాయతీ రాజ్ చట్టం2018 సవరణకు ఆమోదం తెలిపిన కేబినెట్.. రిజర్వేషన్ల పరిమితిపై గత ప్రభుత్వం తెచ్చిన ఆర్డినెన్స్ స్థానంలో ఈ అసెంబ్లీలో ప్రత్యేక బిల్లు ప్రవేశ పెట్టాలని నిర్ణయించింది. అసెంబ్లీ తర్వాత ప్రత్యేక జీవో తెచ్చి కులగణన ఆధారం గా తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని చూస్తోంది. మొత్తానికి స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయనే దానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెర దింపింది.



## ఉత్తరాది రాష్ట్రాల్లో జలవిలయం..

**న్యూఢిల్లీ, ఆగస్టు 30 రిపబ్లిక్ న్యూస్ :** ఉత్తరాది రాష్ట్రాలను భారీ వర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి. ఢిల్లీతోపాటూ ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, పంజాబ్, హర్యానా, జమ్ము కశ్మీర్ తదితర రాష్ట్రాల్లో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాలకు ఎక్కడికక్కడ వరదలు సంభవించాయి. అనేక చోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి. మిగతా2లో...

# గన్‌పార్క్ వద్ద బిఆర్ఎస్ నిరసన

**ఎరువుల కొరతపై విమర్శలు**

**పిసి ఘోష్ కాదు..సిసిసి ఘోష్ అంటూ ఎద్దేవా**

**కాళేశ్వరం మొదలు అన్ని అంశాలపైచర్చకు సిద్ధం**

**బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ వెల్లడి**



**హైదరాబాద్,ఆగస్టు 30 రిపబ్లిక్ న్యూస్ :** శనివారం తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నెలకొన్న ఎరువుల సంక్షోభంపై భారత రాష్ట్ర సమితి వినూత్న నిరసన చేపట్టింది. గన్‌పార్క్ వద్ద అమరులకు నివాళి అర్పించి అసెంబ్లీకి వచ్చారు. అమరుల స్థూపం మిగతా2లో...

## సెప్టెంబర్ 7న అరుదైన బ్లడ్ మూన్



**న్యూఢిల్లీ,ఆగస్టు 30 రిపబ్లిక్ న్యూస్** ఖగోళ ప్రియులకు గుడ్‌న్యూస్. వచ్చే నెల సెప్టెంబర్ 7న అరుదైన సంపూర్ణ చంద్ర గ్రహణం ఏర్పడనున్నది. ఈ సమయంలో చంద్రుడు ఎరుపు రంగులో మెరిసిపోనున్నాడు. దీన్ని బ్లడ్‌మూన్‌గా పిలుస్తారు. భారత్‌తో సహా ఆసియా, ఆఫ్రికా, ఆస్ట్రేలియా దేశాల్లో ఈ గ్రహణం స్పష్టంగా కనిపించనున్నది. అమెరికా ఖండంలో మాత్రం గ్రహణం కనిపించదని మిగతా2లో...

# ప్రజలకు అనుగుణంగా పాలన: నారాయణ


2లో

# రాయలసీమ మళ్ళీ రతనాలసీమ

(మొదటి పేజీ తరువాయి)

చెక్‌డ్యామ్‌ల ద్వారా నీళ్లిచ్చే అవకాశం ఉంది. కృష్ణా జలాలను 730 కిలోమీటర్లు తీసుకొచ్చిన ఘనత తెదేపాది. ముఠా రాజకీయాలు లేకుండా చేసిన పార్టీ తెదేపా. హంద్రీనీవా ఫేజ్-1, ఫేజ్-2 వల్ల 6 లక్షల ఎకరాలకు సాగునీరు వస్తుంది. 33 లక్షల మందికి తాగునీరు అందుబాటు-లో ఉంటు-ంది. పరిశ్రమలకు కూడా నీళ్లొస్తాయి. ఇప్పుడు కుప్పానికి నీళ్లొచ్చాయి. రాబోయే ఏడాదికి హంద్రీనీవా ద్వారా చిత్తూరుకు కూడా నీళ్లిచ్చే బాధ్యత నాది. రాష్ట్రంలో ప్రతి ఎకరాకు నీళ్లివ్వగలిగితే నా జన్మ సార్థకమవుతుందన్నారు. 2014-2019 మధ్య కాలంలో రాయలసీమ ప్రాజెక్టు కోసం రూ.12,500 కోట్లు- ఖర్చు పెట్టినట్లు చెప్పారు. కానీ, వైకాపా పాలనలో కేవలం రూ.2 వేల కోట్లు- ఖర్చుపెట్టారని విమర్శించారు. కుప్పంలో పర్యటించిన ఆయన.. పరమసముద్రం వద్ద కృష్ణమ్మకు జలహారతి ఇచ్చారు. అనంతరం ఏర్పాటు- చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. గేట్లతో సెట్టింగ్‌లు వేసి నీళ్లు కూడా బయటి నుంచి తీసుకొచ్చి నాటకాలాడిన ఘటనలు చూశాం. విమానం ఎక్కేలోపే నీళ్లన్నీ ఇంకిపోయిన పరిస్థితులు చూశాం. అసత్యాలు చెప్పడంలో వైకాపా దిట్ట. అసాధ్యాలను సుసాధ్యం చేయడం ఎన్డీయే లక్ష్యం అన్నారు. నీళ్లు వచ్చేసరికి వైకాపా నేతలు జీర్ణించుకోలేక పోతున్నారు. ప్రతి చెరువుకు నీళ్లిచ్చే బాధ్యత నాది. మల్యాలలో ప్రారంభించి కుప్పం



పరమసముద్రానికి నీళ్లు తీసుకొచ్చాం. 27 లిఫ్ట్ ఇరిగేషన్లు పెట్టి ఎక్కడికక్కడ నీళ్లు తరలిస్తున్నాం. కుప్పానికి రెండేళ్ల కంటే ముందే కృష్ణా పుష్కరాలు వచ్చాయి. గతంలో రాయలసీమలో కరవు వస్తే.. పశువుల కోసం రైలులో నీళ్లు తెప్పించి కాపాడుకున్నాం. నేను ఏ పని చేయాలన్నా వెంకన్నపై భారం వేసి బుల్లెట్‌లా దూసుకెళ్తా. పవిత్రమైన సంకల్పం ఉంటే ఏ పనైనా జయప్రదమవుతుందన్నారు. పోలవరం-బనకచర్ల పూర్తయి వంశధార నుంచి పెన్నానది వరకు అనుసంధానం చేయగలిగితే కరవనేదే ఉండదన్నారు. నదుల అనుసంధానం ఉపయోగాన్ని తెలంగాణ నేతలు తెలుసుకోవాలి. నీళ్లు సద్వినియోగం చేసుకోవాలని వారికి సూచిస్తున్నా. నీళ్లు లేనప్పుడే వాటి విలువ తెలుస్తుంది. జలాశయాల్లో నీటి నిల్వ ఎంత ముఖ్యమో, భూమినే జలాశయంగా తయారు చేసుకోవడం అంతకంటే ముఖ్యం. ఒక యజ్ఞం ద్వారా అభివృద్ధి కోసం ముందుకెళ్తున్నాం. దానిని భగ్నం చేసేందుకు వైకాపా అన్ని విధాలా ప్రయత్నిస్తోంది. మీకు చేతనైతే అభివృద్ధి, సంక్షేమంలో పోటీపడండని పిలుపునిస్తున్న ట్లు చంద్రబాబు చెప్పారు. వైకాపా ఒక విషవృక్షంగా తయారైంది. మనం ఏ మంచి పని చేస్తున్నా అడ్డుకు నేందుకు ప్రయత్నిస్తున్నారని చంద్రబాబు మండి పడ్డారు. మంత్రి నిమ్మల రామానాయుడు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల నిర్వహణకు గ్రీన్ సిగ్నల్

(మొదటి పేజీ తరువాయి)

గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా అజారుద్దీన్, కోదండరాం పేర్లను గవర్నర్‌కు క్యాబినెట్ సిఫార్సు చేసింది. అసెంబ్లీ కమిటీ- హాలులో జరిగిన ఈ మంత్రివర్గ సమావేశంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశంతోపాటు-, ఇటీ-వలి వర్షాలు, వరదలతో నష్టపోయిన రైతులను ఆదుకోవడంపైనా చర్చించారు. పంటలు, రోడ్లు, ఇతర నష్టాలపై కేంద్ర ఆర్థికశాఖ సాయం కోరుతూ తీర్మానం చేశారు. కేబినెట్ వివరాలను మంత్రి పొంగులేటి మీడియాకు వివరించారు. మరోవైపు సెప్టెంబర్ 30లోగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఇప్పటికే హైకోర్టు స్పష్టం చేసిన నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి కూడా క్యేబినెట్ నిర్ణయం తీసుకుందని అన్నారు. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు సెప్టెంబర్‌లోగా జరపాలని కోర్టు ఆదేశించింది. మొత్తం రిజర్వేషన్ల పరిమితి 50 శాతానికి మించకూడదని గత ప్రభుత్వం 2018 ఆర్డినెన్స్ తీసుకొచ్చింది. దీనిపై ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం ఆర్డినెన్స్ చేసి గవర్నర్ కు పంపింది. ప్రస్తుతం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు రాష్ట్రపతి దగ్గర పెండింగ్ లో ఉందన్నారు. ముస్లిం కోటా పేరుతో బీజేపీ బిల్లును అడ్డుకుంటోంది. రాష్ట్రపతి ఆమోదం తెలపకుండా ప్రధాని మోదీ సర్కార్ అడ్డుకుంటోంది. కేంద్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా 42 శాతం రిజర్వేషన్లకు ఆమోదం తెలపాలని ఢిల్లీలో నిరసన కూడా తెలిపినట్లు వెల్లడంచారు. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ లుగా కోదండరాం, అజారుద్దీన్ పేర్లను సిఫారసు చేస్తూ తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపింది. సుప్రీంకోర్టు తీర్పుతో కేబినెట్ మరోసారి గవర్నర్ కోటా ఎమ్మెల్సీల పేర్లను సిఫారసు చేసింది. అయితే కోదండరాం పేరుతో పాటు- ఈ సారి అమీర్ అలీ ఖాన్ స్థానంలో అజారుద్దీన్ కు స్థానం కల్పించాలని నిర్ణయించారు. ఎమ్మెల్సీలుగా కోదండరాం, ఆమిర్ అలీఖాన్ నియామకాన్ని సవాల్ చేస్తూ బీఆర్ఎస్ నేతలు దాసోజు శ్రవణ్, కుర్ర సత్యనారాయణ 2024 ఆగస్టులో సుప్రీంకోర్టులో సివిల్ అప్లికేషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఈ పిటిషన్ ను విచారించిన సుప్రీం కోర్టు.. గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకంలో ప్రొఫెసర్ కోదండరాం, ఆమిర్ అలీ ఖాన్ కేసు విషయంలో 2025 ఆగస్టు 13 న స్టే విధించింది. 2024 ఆగస్టు 14న తాము ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వుల తర్వాత జరిగిన పరిణామాలు ఆ ఉత్తర్వులకు వ్యతిరేకంగా ఉంటే ఎమ్మెల్సీల నియామకాన్ని రద్దు చేస్తామని వ్యాఖ్యానించింది. అయితే.. ఏదైనా తుది ఉత్తర్వులకు లోబడే ఉంటుందని స్పష్టం చేస్తూ.. తదుపరి విచారణను 2025 సెప్టెంబర్ 17కు వాయిదా వేసింది. ఈ క్రమంలో మరోసారి గవర్నర్ కోటా ఎమ్మెల్సీ పేర్లను సిఫారసు చేసింది తెలంగాణ కేబినెట్.. ఎమ్మెల్సీలుగా కోదండరాం, అజారుద్దీన్ పేర్లను ఖరారు చేసింది. అయితే ఈ సారి అమీర్ అలీ ఖాన్ ప్లేసులో అజారుద్దీన్ కు అవకాశం కల్పించింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో అజారుద్దీన్ కు ఎమ్మెల్సీ ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. దీంతో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ తరపున కొత్త అభ్యర్థికి అవకాశం రానుంది. ఇకపోతే బీసీ రిజర్వేషన్లపై కేబినెట్‌లో కీలక చర్చ జరిగిందని, అసెంబ్లీలో రిజర్వేషన్ బిల్లులను ఆమోదిస్తాం అని పొంగులేటి అన్నారు. భారీ వర్షాలతో కామారెడ్డి, మెదక్ జిల్లాల్లో భారీ నష్టం వాటిల్లింది. పంట, ఆస్తి, రహదారుల నష్టం అధికంగా జరిగింది. వరద నష్టాన్ని అంచనా వేయాలని అధికారులకు చెప్పాం. వర్షాల వల్ల జరిగిన నష్టం అంచనాల పై సెప్టెంబర్ 4న ఉన్నతాధికారుల సమావేశం నిర్వహిస్తాం అన్నారు. గోలల పాలసీ విధి విధానాలపై చర్చించాం. 2022 - 23 లో రబీ ధాన్యం సేకరణకు టెండర్లు పిలిచారు. మిల్లర్లకు ఇచ్చిన 7లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం రికవరీ కాలేదు.. వారి పై పీడీ యాక్ట్ పెట్టడాని-కై-నా ప్రభుత్వం వెనకాడదు. మత్స్య సహకార సంఘాలకు పర్సనల్ ఇంచార్జీలను నియమించాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. నేషనల్ హైడ్రాలజీ ప్రాజెక్ట్‌కు కేబినెట్ ఆమోదం తెలిపిందని అన్నారు.

# ట్రంప్ సుంకాలు చట్టవిరుద్ధం

**• అమెరికా ఫెడరల్ కోర్టు తీర్పు**

**వాషింగ్టన్,ఆగస్టు 30 రిపబ్లిక్ న్యూస్** డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాలు చట్టవిరుద్ధమని అమెరికా ఫెడరల్ కోర్టు తీర్పునించింది. టారిఫ్‌లను విధించేందుకు అధ్యక్షుడికి విస్తత అధికారాలు లేవని స్పష్టం చేస్తూ, ఓ ఫెడరల్ అప్పీల్స్ కోర్టు సంచలన వాఖ్యలు చేసింది. ఈ తీర్పుపై డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా స్పందించారు. ఇది అత్యంత పక్షపాతంతో కూడుకున్న నిర్ణయమని, దీనిపై సుప్రీంకోర్టులో అప్పీల్ చేస్తామని ఆయన తన ట్రూత్ సోషల్ ఖాతాలో పేర్కొ న్నారు. ఈ తీర్పు ఇలాగే కొనసాగితే, అది అమెరికాను నాశనం చేస్తుందని ఆయన వ్యాఖ్యానిం చారు. కాగా ట్రంప్ సుప్రీంకోర్టుకు అప్పీల్ చేసుకునేం దుకు వీలుగా ఈ తీర్పు అమలును అక్టోబర్ 14 వరకు కోర్టు నిలిపివేసింది. అప్పటివరకు ప్రస్తుతం ఉన్న టారిఫ్‌లు యథావిధిగా అమల్లో ఉంటాయి. ఈ తీర్పు సుప్రీంలో కూడా నిలబడితే, భారత్‌పై విధించిన 25 శాతం ప్రతిస్పందన సుంకం రద్దవుతుంది.

# సెప్టెంబర్ 18 నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు

(మొదటి పేజీ తరువాయి)

సమావేశాన్ని ఏర్పాటు చేయబోతున్నట్లు అయ్యన్నపాత్రుడు తెలిపారు. దేశంలోని అన్ని రాష్ట్రాల పరిధిలో ఉన్న వివిధ పార్టీలకు చెందిన సుమారు 300 మంది మహిళా ఎమ్మెల్యేలు ఈ సదస్సుకు హాజరుకాబోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి తొలిరోజు సీఎం చంద్రబాబు, లోక్‌సభ స్పీకర్ హాజరవుతారని పేర్కొన్నారు. ముగింపు రోజున గవర్నర్ కూడా వస్తారని చెప్పారు. సదస్సుకు హాజరయ్యే ఎమ్మెల్యేలకు శ్రీవారి దర్శనం కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు.

# ఉత్తరాది రాష్ట్రాల్లో జలవిలయం..

(మొదటి పేజీ తరువాయి)

అనేక ఇళ్లు ధ్వంసమయ్యాయి. రోడ్లు, వంతెనలు కొట్టుకుపోయాయి. ప్రధాన నదులు, వాటి ఉప నదులు ప్రమాదకర స్థాయిని మించి ఉద్ధృతంగా ప్రవహిస్తున్నాయి. ఈ వర్షాలు, వరదలకు భారీగా ఆస్తి, ప్రాణ నష్టం సంభవించింది. ఉత్తరాది రాష్ట్రాల్లో జలవిలయానికి సంబంధించిన షాకింగ్ వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# సెప్టెంబర్ 7న అరుదైన బ్లడ్ మూన్

**(మొదటి పేజీ తరువాయి)**శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. ఈ చంద్రగ్రహణం ఈ ఏడాది రెండోది కావడం విశేషం. తొలి చంద్ర గ్రహణం మార్చి 14న ఏర్పడగా, అది భారత్‌లో కనిపించలేదు. సెప్టెంబర్ 7న జరగబోయే గ్రహణం దేశంలో చాలా చోట్ల స్పష్టంగా కనిపించనున్నది. దాంతో సూతకాలం వర్తిస్తుందని జ్యోతిష పండితులు పేర్కొంటున్నారు. సెప్టెంబర్ 7న పెనుంబ్రల్ గ్రహణం రాత్రి 8.58 గంటలకు ప్రారంభమవుతుంది. పాక్షిక చంద్రగ్రహణం రాత్రి 9.57 గంటలకు మొదలవుతుంది. సంపూర్ణ గ్రహణం రాత్రి 11.30 గంటలకు మొదలవుతుంది. గరిష్ఠ గ్రహణం అర్ధరాత్రి 12.11 గంటలకు దర్శనమిస్తుంది. సంపూర్ణ చంద్రగ్రహణం రాత్రి 12.52 గంటలకు పూర్తవుతుంది. పాక్షిక గ్రహణం తెల్లవారు జామున 1.56 గంటలకు, పెనుంబ్రల్ గ్రహణం ఉదయం 2.55 గంటలకు ముగుస్తాయి. మొత్తం గ్రహణ దశలు కలిపితే 5.27 గంటలు ఉంటుంది. సంపూర్ణగ్రహణం 82 నిమిషాలు ఉంటుంది.

# ప్రజలకు అనుగుణంగా పాలన: నారాయణ

**నెల్లూరు,ఆగస్టు 30 రిపబ్లిక్ న్యూస్** ప్రజల అవసరాలు తెలుసుకుని అందుకు అనుగుణంగా ముందుకు సాగడమే ప్రజాపాలన అని ఏపీ పురపాలకశాఖ మంత్రి నారాయణ అన్నారు. కూటమి ప్రభుత్వం అదే చేస్తోందని అన్నారు. వైకాపా ప్రభుత్వం మాపై కక్షతో అనేక పనులు నిలిపివేసిందని నారాయణ అన్నారు. నెల్లూరులో పర్యటించిన ఆయన.. 15వ డివిజన్ రౌండ్ తూము వద్ద రోడ్డు ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రజలకు ఏం కావాలో తెలుసుకొని పనిచేయడమే సుపరిపాలన అన్నారు. నెల్లూరులో 6 వాటర్ ఎ÷-లాంట్ల ద్వారా ఇంటింటికీ తాగునీరు అందిస్తామని చెప్పారు. జిల్లాలో మరికొన్ని బ్రిడ్జిల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైల్వే ట్రాక్‌ల వద్ద అండర్‌పాస్ బ్రిడ్జల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు. డ్రెయిన్ల పనులు 10 నెలల్లో పూర్తి చేస్తామని చెప్పారు.

# యుద్ధాన్ని ఆపి శాంతిని స్థాపించండి..

**• ప్రధాని మోదీకి జెలెన్‌స్కీ ఫోన్..!**

**న్యూఢిల్లీ,ఆగస్టు 30 రిపబ్లిక్ న్యూస్ :** ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోడిమిర్ జెలెన్‌స్కీ తమ దేశంలో యుద్ధాన్ని ఆపి శాంతి స్థాపన కోసం భారత్ కీలకంగా వ్యవహరించాలని కోరారు. తక్షణమే కాల్పుల విరమణ జరిగేలా చర్యలు తీసుకోవాలని, రాబోయే షాంఘై సహకార సంస్థ సదస్సు వేదికగా రష్యాకు బలమైన సందేశం పంపాలని ఆయన ప్రధాని నరేంద్ర మోదీని అభ్యర్థించారు. చైనా పర్యటనలో ఉన్న ప్రధాని మోదీకి ఉక్రెయిన్ అధ్యక్షుడు ఫోన్ చేసి మాట్లాడారు. గడిచిన నెల రోజుల్లో ఇద్దరు నేతలు ఫోన్‌లో మాట్లాడుకోవడం ఇది రెండోసారి. ప్రధానమంత్రి కార్యాలయం ప్రకటన ప్రకారం.. జెలెన్‌స్కీ ఉక్రెయిన్‌లోని తాజా పరిణామాలు, అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో పాటు యూరప్ నేతలతో చర్చల వివరాలు ప్రధానితో పంచుకున్నారు. దీనికి ప్రతిస్పందనగా మోదీ, ఈ సంక్షోభానికి శాంతియుత పరిష్కారమే సరైన మార్గమని భారత్ ఎల్లప్పుడూ విశ్వసిస్తుందని పునరుద్ఘాటించారు. శాంతి సాధన కోసం చేపట్టే అన్ని ప్రయత్నాలకు భారత్ మద్దతు ఇస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. ఇరువురూ దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాల పురోగతిని కూడా ఈ సందర్భంగా చర్చించారు. ఫోన్ సంభాషణ అనంతరం జెలెన్‌స్కీ సోషల్ మీడియాలో స్పందిస్తూ.. 'మా పట్టణాలపై వరుస దాడులు జరుగుతున్న సమయంలో శాంతి చర్చలు ఫలప్రదం కావు. తక్షణ కాల్పుల విరమణ జరగాలి. ఈ యుద్ధానికి ముగింపు ఇక్కడి నుంచే మొదలవ్వాలి' అని పేర్కొన్నారు. ఎస్‌సీవో సదస్సులో భారత్ రష్యా సహా ఇతర దేశాలకు స్పష్టమైన సంకేతాలు ఇవ్వగలదని ఆశిస్తున్నట్లు తెలిపారు. అలాగే, త్వరలోనే ప్రధాని మోదీని ప్రత్యక్షంగా కలుసుకోవాలనే ఆకాంక్ష వ్యక్తం చేశారు. ప్రస్తుతం ప్రధాని మోదీ చైనాలోని టియాంజిన్‌లో షాంఘై సహకార సంస్థ హాజరవుతున్నారు. ఈ వేదికపైనే ఆయన రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో ద్వైపాక్షిక సమావేశం నిర్వహించనున్నారు. ఈ కీలక భేటీకి ముందు జెలెన్‌స్కీ ప్రధాని మోదీకి ఫోన్ చేయడం ప్రాధాన్యం సంతరించుకున్నది.

# గన్‌పార్క్ వద్ద బిఆర్ఎస్ నిరసన

(మొదటి పేజీ తరువాయి)

వద్ద కాసేపునిరసన వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఇందులో భాగంగా కనీసం 15 రోజులపాటు- అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ఆయన గన్‌పార్క్ వద్ద మీడియాతో మాట్లాడారు.. అసెంబ్లీ సమావేశాలు కనీసం 15 రోజులు లేదా అంతకు మించి నిర్వహించినా తాము సిద్ధమే అని కేటీఆర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఏ అంశాన్ని సభలో పెట్టినా.. అన్నింటికీ సరైన సమాధానం ఇస్తామని ధీమా వ్యక్తం చేశారు. వ్యవసాయ రంగం నుంచి మొదలుకొని ఏ అంశం పైననైనా సభలో చర్చకు పెడితే ఎదుర్కొనేందుకు సంసిద్ధంగా ఉన్నట్లు- పేర్కొన్నారు. వ్యవసాయ విస్తీర్ణంతో పాటు- వ్యవసాయ సంక్షేమానికి మాజీ సీఎం కేసీఆర్ చేసిన కార్యక్రమాలు, పథకాల గురించి వివరిస్తామని అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ అయిన కాళేశ్వరం గురించి కూడా సమాధానం చెబుతామని కేటీఆర్ స్పష్టం చేశారు. అది పీసీ ఘోష్ కమిషన్ కాదు, అది కాంగ్రెస్ పార్టీ వేసుకున్న పీసీసీ ఘోష్ కమిషన్ అని కేటీఆర్ విమర్శించారు

# దసరా తర్వాత 'త్రిశూల్' కార్యక్రమం

## కూటమి 15 ఏళ్లు కొనసాగాలి... జనసేన భవిష్యత్ కార్యాచరణ ప్రకటించిన పవన్!

**ఆగస్టు 30 రిపబ్లిక్ న్యూస్**

ఆంధ్రప్రదేశ్‌లో చారిత్రక విజయం తర్వాత జనసేన పార్టీ భవిష్యత్ ప్రయాణంపై ఆ పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పూర్తి స్పష్టత ఇచ్చారు. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడం, రాబోయే దశాబ్దకాలానికి యువ నాయకత్వాన్ని సిద్ధం చేయడమే లక్ష్యంగా కీలక కార్యాచరణను ప్రకటించారు. విశాఖపట్నంలో నిర్వహించిన 'సేనతో సేనాని' కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్రానికి సుస్థిర పాలన అందించేందుకు ప్రస్తుత ఎన్డీయే కూటమి కనీసం 15 ఏళ్ల పాటు కొనసాగాల్సిన అవసరం ఉందని ఉద్ఘాటించారు. ఈ వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

**సామాన్యుడి కోపం నుంచే జనసేన పుట్టింది**

జనసేన పార్టీ ఆవిర్భావం వెనుక ఉన్న స్ఫూర్తిని పవన్ కల్యాణ్ కార్యకర్తలతో పంచుకున్నారు. "ఇది ఏదో కులం, కుటుంబం, ప్రాంతం కోసం పెట్టిన పార్టీ కాదు. ఒక సగటు మనిషి గుండెల్లో రగిలే కోపం నుంచి, ఆవేదన నుంచి పుట్టిన పార్టీ జనసేన" అని ఆయన అన్నారు. గడిచిన 11 ఏళ్లలో తన వ్యక్తిగత జీవితాన్ని, సినిమాలను పక్కనపెట్టి కేవలం పార్టీ కోసమే జీవించానని గుర్తుచేసుకున్నారు. సినీ నటుల లోపల కూడా రగిలే అగ్నిగుండాలు ఉంటాయని అన్నారు. ఎన్నో అవమానాలు, కష్టనష్టాలు ఎదురైనా సిద్ధాంతాలకు కట్టుబడి నిలబడటం వల్లే చారిత్రక విజయం సాధ్యమైందని, పోటీ చేసిన ప్రతిచోటా గెలిచి 100 శాతం స్ట్రైక్ రేట్ సాధించామని తెలిపారు. ఉద్దానం కిడ్నీ బాధితుల సమస్యల పరిష్కారం, ఏజెన్సీలో గిరిజనుల కష్టాలు తీర్చడం



వంటివి తనకు ఆత్మసంతృప్తినిచ్చాయని పేర్కొన్నారు. కేవలం సిద్ధాంతాలపై నమ్మకం ఉన్నవారే నేటికీ తనతో కలిసి నడుస్తున్నారని పవన్ స్పష్టం చేశారు.

**దసరా తర్వాత 'త్రిశూల్'.. నాయకత్వ వికాసమే లక్ష్యం**

పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేసేందుకు పవన్ కల్యాణ్ ఒక స్పష్టమైన ప్రణాళికను ఆవిష్కరించారు. దసరా పండుగ తర్వాత 'త్రిశూల్' అనే ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమం ద్వారా పార్టీలోని ప్రతి క్రియాశీల సభ్యుడిని నేరుగా పార్టీ సెంట్రల్ కమిటీ నేతలతో అనుసంధానం చేస్తామని వివరించారు. దీని కోసం ప్రత్యేకంగా ఒక కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రాబోయే పదేళ్లలో యువతను బలమైన నాయకులుగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని, 2030 నాటికి అనేకమంది శక్తివంతమైన నాయకులను రాష్ట్రానికి అందిస్తానని హామీ ఇచ్చారు. పార్టీ కోసం నిరంతరం శ్రమిస్తున్న వీరమహిళలకు సముచిత స్థానం కల్పిస్తామని, పార్టీ పదవుల్లో వారికి 33 శాతం కేటాయిస్తామని ప్రకటించారు. క్రమశిక్షణ, అంకితభావం, స్థిరత్వం ఉంటే ఎవరైనా ఉన్నత స్థాయికి ఎదగవచ్చని యువతకు పిలుపునిచ్చారు.

**కూటమి పటిష్ఠంగా ఉండాలి**

ప్రస్తుత కూటమి ప్రభుత్వ స్థిరత్వంపై పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. "మనం బలహీనపడితే రాష్ట్రంలో మళ్లీ అరాచక పాలన వస్తుంది. కాబట్టి ఈ కూటమి చాలా కాలం కొనసాగాలి. రాష్ట్రానికి వచ్చే 15 ఏళ్ల పాటు రాజకీయ స్థిరత్వం చాలా అవసరం" అని ఆయన అభిప్రాయపడ్డారు. భాగస్వామ్య పక్షాల మధ్య చిన్న చిన్న సమస్యలు తలెత్తితే వాటిని సామరస్యంగా చర్చించుకుని పరిష్కరించుకోవాలని సూచించారు. 2019-24 మధ్య కాలంలో తమ పార్టీ ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నా, ఎన్నడూ ప్రధాని లేదా హోంమంత్రి సహాయం కోరలేదని, ఆత్మగౌరవంతోనే నిలబడ్డామని గుర్తుచేశారు.

ప్రజాస్వామ్య వ్యవస్థలో హింసకు తావులేదని, తాను విప్లవ మార్గాన్ని ఎంచుకోలేదని పవన్ పేర్కొన్నారు. రాజకీయాలంటే వ్యాపారం కాదని, ప్రజాసేవ అని నమ్మి నిస్వార్థంగా పనిచేస్తున్నందునే మంచి ఫలితాలు వస్తున్నాయని ఆయన కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సభ జనసేన శ్రేణుల్లో నూతనోత్సాహాన్ని నింపడంతో పాటు, పార్టీ భవిష్యత్ ప్రయాణంపై ఒక స్పష్టమైన మార్గదర్శినిగా నిలిచింది.

# డ్రగ్స్ వద్దు బ్రో అనే పోస్టర్లు ఆవిష్కరణ చేసిన ఈగల్ ఐజి ఆకే రవికృష్ణ ఐపియస్.

అశోక ఉమెన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న. ఈగల్ ఐజి .

డ్రగ్స్ అనర్థాలపై, సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలకు అవగాహన తీసుకురావడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం.

డ్రగ్స్ సమాచారాన్ని టోల్ ఫ్రీ నంబర్ 1972 నెంబరుకు తెలియజేయండి.

ప్రజలు, యువత ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే 1930 కు తెలిజేయండి.





**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 30)**
డ్రగ్స్ రహిత సమాజమే మన లక్ష్యమని, సమిష్టి కృషితో డ్రగ్స్ ను పారద్రోలుదామని, ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని ఈగల్ ఐజి ఆకే రవికృష్ణ ఐపియస్ పిలుపునిచ్చారు. శనివారం కర్నూల్ , దూపాడు దగ్గర ఉన్న అశోక ఉమెన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈగల్ ఐజి ముఖ్య అతిథిగా పాల్గొని డ్రగ్స్ వద్దు బ్రో అనే కార్యక్రమం పై అవగాహన చేశారు. ఈసందర్భంగా ఈగల్ ఐజి ఆకే రవి కృష్ణ మాట్లాడుతూ...డ్రగ్స్ వద్దు బ్రో అనే పేరుతో పోస్టర్స్ ను విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ పోస్టర్స్ ఆవిష్కణలో డ్రగ్స్ మిమ్మల్నే కాదు, మీ కుటుంబాలని నాశనం చేస్తుంది, బాల్యాన్ని బలి తీసుకుంటున్న డ్రగ్స్ మత్తులో పిల్లల పై అఘాయిత్యాలు,డ్రగ్స్ కేసుల్లో ఇరుక్కోంటున్న విద్యార్థులు అనే పోస్టర్లను ఆవిష్కరణ చేశారు. యువత తప్పు ద్రోవ పడకూడదన్నారు. విద్యార్థులు బాగా చదువుకోవాలన్నారు. ప్రజల జీవితాలు, ఆరోగ్యాలతో చెలగాటమాడే డ్రగ్స్, గంజాయిను సమిష్టిగా నిరోధించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్, గంజాయిని కట్టడి చేయడం కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఈగల్ పేరుతో యాంటీ డ్రగ్ టాస్క్ ఫోర్స్ ను ఏర్పాటు చేసిందన్నారు. ఎక్కడైనా గంజాయి సాగు, డ్రగ్స్ అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగం, తదితరాల గురించి సమాచారం టోల్ ఫ్రీ నంబర్ 1972 కు అందించాలన్నారు. వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు మరియు నంద్యాల జిల్లాలకు చెందిన అసిస్టెంట్ ఎక్సైజ్ కమిషనర్ ఆర్. హనుమంత రావు, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ డ్రగ్స్ రమాదేవి , అశోక గ్రూప్స్ ఆఫ్ ఇన్ స్టిట్యూషన్స్ సి ఈ ఓ డా. హరికృష్ణ, అశోక్ ఇంజనిరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా. ఆర్ .నవీన్, ఈగల్ టీం పోలీసు అధికారులు , సిఐ ప్రసాద్, ఎస్సై సుజన్ కుమార్, పోలీసు సిబ్బంది ఉన్నారు.

# బాల వివాహాలు జరగకుండా ప్రతి ఒక్కరు కృషి చేయాలి




**ఓర్వకల్లు ప్రతినిధి, ఆగస్టు 30, (రిపబ్లిక్ న్యూస్)**
ఓర్వకల్లు మండల కేంద్రంలో శనివారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ శివాధికార సంస్థ అధ్యక్షులు జి, కబడ్డీ, కర్నూలు వారి సూచనల మేరకు బి, నీల వెంకట శేషాద్రి ఓర్వకల్లు పొదుపు భవనంలో నలాఓర్వకల్లు మండలంలో శనివారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు జి.కబర్ధి, కర్నూలు వారి సూచనల మేరకు బి.లీలావెంకట శేషాద్రి ఓర్వకల్లు పొదుపు భవన్‌లో నల్సా పథకములపై న్యూ మాడ్యూల్ లీగల్ సర్వీసెస్ క్యాంపు నిర్వహించారు. సమాజంలో జరుగుతున్న అఘాయిత్యాలు, ఆకృత్యాలు, బాల్యవివాహాలు, దళిత గిరిజనులపై అత్యాచారాలు, కుల దూషనలు, దాడులను అరికట్టాలంటే చట్టాలపై అవగాహన పెంచుకోవాలని కోరారు.?

# యూరియాను బ్లాక్ మార్కెట్లో అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటాం

మండలంలోని,ఎరువుల దుకాణాలను, గోడౌన్లను పరిశీలించిన తహసిల్దార్ జి. సుభద్రమ్మ, వ్యవసాయ శాఖ అధికారి-ఎం.వెంకట మహేశ్వర్ రెడ్డి





**పాములపాడు ఆగస్టు 30 రిపబ్లిక్ న్యూస్:-**
యూరియాను బ్లాక్ మార్కెట్లో అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని తహసిల్దార్- జి.సుభద్రమ్మ, అగ్రికల్చర్ ఏవో- ఎం.వెంకట మహేశ్వర్ రెడ్డి లు ఎరువుల దుకాణదారులను హెచ్చరించారు. శనివారం తహసిల్దార్- జి.సుభద్రమ్మ, మండల వ్యవసాయ అధికారి- ఎం వెంకట మహేశ్వర్ రెడ్డి లు పాములపాడు మండలంలోని, మద్దూరు, కృష్ణానగర్ గ్రామాలలోని, శ్రీ సీతారామ ట్రేడర్స్,న్యూ శ్రీలక్ష్మి వెంకట సాయి ట్రేడర్స్,ఉమా ఆగ్రో ఏజెన్సీ, మహాలక్ష్మి ట్రేడర్స్, శ్రీ జయసింహాద్రి ఫర్టిలైజర్ ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ముందుగా లైసెన్సులను,స్టాక్ రిపోర్టులను, బిల్లులను పరిశీలించి, గోడౌన్లలోని ఎరువుల నిలువలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ జి.సుభద్రమ్మ మాట్లాడుతూ యూరియా కొరత కారణంగా కొందరు డీలర్లు, యూరియాను దాచి బ్లాక్ మార్కెట్లో ఎక్కువ ధరలకు అమ్ముతున్నట్లు సమాచారం అందిందని అలా ఎవరైనా యూరియాను బ్లాక్ మార్కెట్లో అమ్మితే, లైసెన్స్ రద్దు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండల వ్యవసాయ అధికారి-ఎం.వెంకట మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ గత 15 రోజుల నుండి యూరియా కొరత ఉందని, ప్రభుత్వం నుండి యూరియా అందిన వెంటనే డీలర్లకు పంపిణీ చేస్తామని తెలిపారు. అనంతరం మద్దూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గోడౌన్ తనిఖీ చేసి రికార్డులను, స్టాకును పరిశీలించారు వీరి వెంట వ్యవసాయ శాఖ సిబ్బంది ఉన్నారు. ఈ కార్యక్రమంలో మద్దూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈవో- సయ్యద్.ముర్తుజావలీ, తదితరులు పాల్గొనడం జరిగింది.

# బాల్యవివాహాలు చట్టరీత్యా నేరం

## - కోనేరు సంస్థ కోఆర్డినేటర్



**కర్నూలు ఆగస్టు 30 రిపబ్లిక్ న్యూస్:-**
బాల్యవివాహాలు చట్టరీత్యా నేరం అని, బాలికలు రక్షించబడాలంటే 1098కి కాల్ కోనేరు సంస్థ కోఆర్డినేటర్ మునుస్వామి అన్నారు. శనివారం కర్నూలు జిల్లా ఓర్వకల్లు పొదుపు భవనం లో బాల్యవివాహలపై అవగాహన కార్యక్రము లను, నన్నూరు ఉన్నత పాఠశాలలో ప్రతిజ్ఞ, కె.వి.ఆర్ కళాశాలలో నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొనడం జరిగింది . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. 18 సంవత్సరాల్లోపున బాలికలంతా మైనర్లే.. వారికి వివాహం చేస్తే చట్టపరంగా శిక్షలు ఉంటాయని ఆయన తెలిపారు. రెండు సంవత్సరాలకు శిక్ష, లక్ష రూపాయల జరిమానా విధించడం జరుగుతుందన్నారు. అలాగే పెళ్లి కూతురు పెళ్లి కొడుకు వారి తల్లిదండ్రులు వారి బంధువులు వివాహ నిర్వాహకులు శిక్ష అర్హులవుతారని జడ్జి వివరించారు. అందుకే బాల్య వివాహాలు జరగకముందే, డి ఎల్ ఎస్ ఏ టోల్ ఫ్రీ నెంబర్, 15100, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కి కాల్ చేసి సమాచారం అందించాలన్నారు. బాధిత బాలికకు చదువుతోపాటు వసతి ఉచితంగా అందించి ఆదుకోవడం జరుగుతుందన్నారు. దీంతోపాటు బాలికల భవిష్యత్తును మొగ్గలోనే తుంచేసినట్లు అవుతుందని వార్తలు తెలిపారు. మంచి చదువులు చదివి భావి భారత పౌరుల తీర్చిదిద్ది దేశానికి సేవలందించాలన్నారు. మీ చదువులు దేశ భవిష్యత్తు మీద ఆధారపడి ఉంటుందన్నారు. అలాగే కుటుంబానికి ఆ ఊరికి పాఠశాలకు కళాశాలలో మంచి పేరుతో తీసుకొచ్చే చదువులు చదవాలని విద్యార్థినీలకు విజ్ఞప్తి చేశారు. బాల్యవివాహాలు వల్ల భవిష్యత్తులో అనేక అనారోగ్య సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు అందుకే ప్రతి ఒక్కరు మేజర్ అయిన తర్వాతనే వివాహాలు చేసుకోవాలన్నారు. తల్లిదండ్రులు ఎన్నో ఆశలు పెట్టుకొని మిమ్మల్ని చదివిస్తున్నారని వాళ్ళ ఆశలను ఆశయాలను నెరవేర్చగల నెరవేర్చాలని ఆయన కోరారు.

**స్టాల్స్ ఏర్పాటు:**
గౌరవ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కర్నూలు వారు,డిస్టిక్ ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ వారు, వైద్య ఆరోగ్యశాఖ వారు, కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ వారు స్టాల్స్ లను ఏర్పాటు చేయడం జరిగినది. స్టాల్ ల ప్రాముఖ్యతను తెలియజేయడం జరిగినది.
ఈ కార్యక్రమం లో ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ పి. నిర్మల, సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ బి. రాధిక, అసిస్టెంట్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ హుస్సేనయ్య, సీనియర్ న్యాయవాది జయరాజ్,మానసిక నిపుణులు డాక్టర్ సుమంత్, డిస్ట్రిక్ట్ ఇమ్యూనైజషన్ ఆఫీసర్ నాగప్రసాద్, ఓర్వకల్ ఎంపీడీవో శ్రీనివాసులు , ఓర్వకల్ డిప్యూటీ తసీల్దార్ సతీష్ , ఓర్వకల్ యస్ ఐ సునీల్ కుమార్, ఓర్వకల్ మండల్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఓంకార్ యాదవ్,డిస్ట్రిక్ట్ చైల్డ్ వెల్ఫేర్ ఆఫీసర్ శారద, కర్నూలు ఐసిడిఎస్ సిడిపిఓ అనురాధ, నన్నూరు హెల్త్ సెంటర్ డాక్టర్ కరుణ, ఓర్వకల్ ఏపి ఎమ్ లు శ్రీనివాసులు వెంకటరామిరెడ్డి, పురోహితులు పాస్టర్లు, కాజీలు మరియు వెలుగు,అంగన్వాడీ కార్యకర్తలు, ఆశ వర్కర్లు, సచివాలయం మహిళా పోలీసులు, మహిళలు పాల్గొన్నారు.




# స్వామిత్వ కార్యక్రమంలో భాగంగా వ్యక్టైరైజేషన్ పనులపై ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎంపీడీవో-ఎన్.చంద్రశేఖర్




**పాములపాడు ఆగస్టు 30 రిపబ్లిక్ న్యూస్:-**
పాములపాడులోని, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో స్వామిత్వ కార్యక్రమం కింద ఎంపికైన గ్రామ పంచాయతీలలో వెక్టరైజేషన్ పనులను( సర్వే/మ్యాపింగ్‌లో గ్రామ పంచాయతీ సరిహద్దులు, రోడ్లు, ఇళ్ళు మొదలైన భౌగోళిక వివరాలను డిజిటల్ మ్యాప్ రూపంలోకి మార్చే ప్రక్రియ) తక్షణం పూర్తి చేయుటకు ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో ఎంపీడీవో- ఎన్.చంద్రశేఖర్ శనివారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో- ఎన్. చంద్రశేఖర్ మాట్లాడుతూ చెలిమిళ్ళ గ్రామ పంచాయతీ నందు పెండింగ్‌లో ఉన్న పనులను నిర్ణీత సమయంలో పూర్తిచేయవలసిందిగా స్పష్టమైన సూచనలు చేశారు. సంబంధిత సిబ్బంది అందరూ స్వామిత్వ కార్యక్రమంలో పాల్గొని, విజయవంతంగా అమలు కావడానికి పూర్తి సహకారం అందించవలసిందిగా కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో ఈఓపిఓఆర్డి- ఎం.సులోచన, గ్రామ సచివాలయాల ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొనడం జరిగింది.

# గుండ్రేవుల ప్రాజెక్టు నిర్మాణానికి మద్దతు ఇవ్వండి

## -తెలకపల్లి రవిను కోరిన కేపియస్ అధినేత శ్రీహర్ష

**కర్నూలు ప్రతినిధి ఆగస్టు 30(రిపబ్లిక్ న్యూస్)** కర్నూలు జిల్లా ప్రజల చిరకాల స్వప్నం గుండ్రేవుల ప్రాజెక్టు నిర్మాణానికి కర్నూలు ప్రగతి సమితి చేస్తున్న పోరాటానికి మద్దతు ఇవ్వాలని ప్రముఖ విశ్లేషకులు, జర్నలిస్టు, మేధావులు తెలకపల్లి రవిను కేపియస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం.శ్రీహర్ష కోరారు. శనివారం నగరానికి విచ్చేసిన తెలకపల్లి రవిను 19వ వార్డు యూటిఎఫ్ భవనంలో శ్రీహర్ష మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా వెనుకబాటుతనం, ఉపాధి అవకాశాలు, గుండ్రేవుల ప్రాజెక్టు నిర్మాణం తదితర సమస్యలను శ్రీహర్ష రవికి వివరించి, తమ ప్రాంత అభివృద్ధికి మద్దతు కోరారు.



# కోరుట్లలో వినాయక మండపాలను సందర్శించిన ఎస్పీ

**కోరుట్ల టౌన్, ఆగస్ట్ 30 (రిపబ్లిక్ న్యూస్)** వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కోరుట్ల పట్టణంలోని పలు వినాయక మండపాలను జగిత్యాల ఎస్.పి అశోక్ కుమార్ శనివారం సాయంత్రం సందర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎస్పీ అశోక్ కుమార్ యూత్ సభ్యులకు పలు సూచనలు చేశారు. నవరాత్రి ఉత్సవాల భద్రతా ఏర్పాట్లపై స్థానిక సీఐ సురేష్ బాబు, ఎస్సై చిరంజీవి లను ను అడిగి తెలుసుకొని, పలు సూచనలు చేశారు. ఎస్పీ వెంట కోరుట్ల సీఐ సురేష్ బాబు, ఎస్సై చిరంజీవి, తదితర పోలీస్ సిబ్బంది వున్నారు.

# 100 రోజుల ప్రణాళికలో భాగంగా జాతీయ క్రీడా దినోత్సవం



**కోరుట్ల టౌన్, ఆగస్ట్ 30 (రిపబ్లిక్ న్యూస్)** 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా కోరుట్ల, మెట్‌పల్లి మునిసిపాలిటీల మధ్య కోరుట్ల మున్సిపల్ కమిషనర్ సమక్షంలో శనివారం క్రికెట్ మ్యాచ్ నిర్వహించారు. ఈ మ్యాచ్ లో కోరుట్ల పురపాలక సంఘం టీమ్ గెలుపు సాధించింది. ఈ సందర్భంగా కోరుట్ల పురపాలక సంఘం కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ జాతీయ క్రీడా దినోత్సవం 2025 సందర్భంగా ఈ పోటీలు నిర్వహించడం జరిగిందని, గెలుపోటములు సహజమని తెలిపారు. గెలుపొందిన కోరుట్ల పురపాలక సంఘం టీంకు అభినందనలు తెలిపారు.

# కొనసాగుతున్న 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక



**కోరుట్ల టౌన్, ఆగస్ట్ 30 (రిపబ్లిక్ న్యూస్)** 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మున్సిపల్ కమిషనర్ రవీందర్ ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణంలోని పలు వార్డులలో మున్సిపల్ సిబ్బంది శనివారం మురికి కాల్వలను శుభ్రం చేసి, పిచ్చి మొక్కలను తొలగించి, బ్లీచింగ్ స్ప్రే చేశారు. బస్టాండ్ దగ్గర పబ్లిక్ టాయిలెట్ ను సందర్శించి, రోడ్డు మీద ఏర్పడిన గుంతలను సిమెంట్ కంకరతో పూడ్చి వేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్, సానిటరీ ఇన్స్పెక్టర్ లు రాజేంద్రప్రసాద్, అశోక్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ కాణిపాక వరసిద్ధి వినాయకస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా పట్టువస్త్రాలను కసాపురం ఆంజనేయస్వామి దేవస్థానం నుంచి సమర్పించిన అనంతపురము జిల్లా పార్టీ అధ్యక్షుడు కార్మిక సంక్షేమ శాఖ బోర్డు చైర్మన్ వెంకటశివుడు యాదవ్





**గుంతకల్ ఆగస్టు 30(రిపబ్లిక్ న్యూస్)**
చిత్తూరు జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ కాణిపాక వరసిద్ధి వినాయకస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా కసాపురం ఆంజనేయస్వామి ద్వారా పట్టు వస్త్రాలను సమర్పించారు.
ఈ సందర్భంగా ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, రైతులకు పంటలు సమృద్ధిగా పండి సిరిసంపదలతో ఉండాలని స్వామి వారిని కోరారు. ఈ కార్యక్రమంలో కసాపురం ఆలయం ధర్మకర్త సుగుణమ్మ తెలుగుదేశం పార్టీ నాయకులు బండారు ఆనంద్ రామరాజు యాదవ్బీ వార్డ్ ఇంచార్జ్ పరశు రాముడుబీ నరసింహులుబీ లింగరాజుబీ సుంకయ్యబీ హరిచంద్రబీ గుత్తి మోడల్ స్కూల్ చైర్మన్ పవన్ యాదవ్ మరియు కసాపురం ఆలయం పురోహితులుబీ ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు......

## ఎస్సీ, యస్ టి చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగివుండాలి- బనగానపల్లె జడ్జి ప్రతిమ

**బనగానపల్లె, ఆగస్టు 30 రిపబ్లిక్( న్యూస్)**



సమాజంలో జరుగుతున్న అఘాయిత్యాలు, ఆకృత్యాలు, బాల్యవివాహాలు, దళిత గిరిజనులపై అత్యాచారాలు, కుల దూషణలు దాడులను అరికట్టాలంటే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని బనగానపల్లె జూనియర్ సివిల్ జడ్జి ప్రతిమ అన్నారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆదేశాల మేరకు బనగానపల్లె జూనియర్ సివిల్ జడ్జి ఎస్. ప్రతిమ శనివారం బనగానపల్లె గ్రామం ఎస్ సి కాలనీ తెలుగు పేట నందు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. జడ్జి మాట్లడుతూ లైంగిక నేరాల నుంచి పిల్లల రక్షణ చట్టం మరియు మాదక ద్రవ్యాల నిరోధక చట్టం, పి.సి.ఆర్ చట్టం, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్, ర్యాగింగ్ చట్టం, పై అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమాని తెలిపారు. బాల్య వివాహాలు చేస్తే తల్లిదండ్రులపై ప్రోత్సాహకులు పై కేసులు నమోదు చేస్తామని తెలిపారు. సమాజంలో జరుగుతున్న అఘాయిత్యాలు, ఆకృత్యాలు, బాల్యవివాహాలు, దళిత గిరిజనులపై అత్యాచారాలు, కుల దూషణలు దాడులను అరికట్టాలంటే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బనగానపల్లె సిఐ ప్రవీణ్ కుమార్ న్యాయవాదులు తులసిశ్వరమ్మ, ఆజామ్ హుస్సేన్, అల్లావుద్దీన్, ముజహిర్ హుస్సేన్ పాల్గొన్నారు..

## గజకర్ణగా కొలువుదీరిన గణనాథుడు

### నాలుగవ రోజు విశేష పూజలు - మామిడూరు రాఘవ





**అనంతపురం ప్రతినిధి, ఆగస్టు 27,(రిపబ్లిక్ న్యూస్):**
నగరంలోని సాయినగర్ జీరో క్రాస్ లో ఉన్న శ్రీ మేధా కళాశాల ముందు వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం గజకర్ణ టీం మామిడూరు రాఘవ మిత్ర బృందం ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలు జరిగాయి. అనంతరం గజకర్ణ టీం రాఘవ, మిత్రుల కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని శ్రీ విఘ్నేశ్వర స్వామికి తొలి పూజలు ఘనంగా నిర్వహించారు. మిత్రులు ఎన్. బి మోహన్, టి. శివకుమార్ తోపాటు సెక్షా, మిత్ర బృందం తదితరులు పాల్గొన్నారు. ప్రతి వార్షిక గణపతి ఉత్సవాన్ని పర్యావరణ పరిరక్షణ వైపు దృష్టి సారించి "గజకర్ణ"వినాయకుడిని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మామిడూరు రాఘవ మాట్లాడుతూ ప్లాస్టర్ ప్యారిస్ విగ్రహాలకు ప్రత్యామ్నాయంగా మట్టి విగ్రహాలను ఏర్పాటు చేశారన్నారు. అనంతరం జిల్లా ప్రజలుకు ఆయురారోగ్యాలు భగవంతుడు కలిగించాలని కోరారు. రెండు రోజులపాటు మధ్యాహ్నం భోజన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో యశ్వంత్ రెడ్డి, కె.ఎం.జయంత్ , కె.ఎం.సాయి, కె.ఎం. కాంతు మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# స్వర్గీయ పల్లె ఉమా వర్ధంతి వేడుకలు

## నివాళులు అర్పించిన పల్లె కుటుంబ సభ్యులు





**అనంతపురం ప్రతినిధి, 30, (రిపబ్లిక్ న్యూస్):**
మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సతీమణి కీశే పల్లె ఉమా గారి 7వ వర్ధంతి వేడుకలు వైభవంగా నిర్వహించారు. రాప్తాడు మండలం ప్రసన్నాయన పల్లి సమీపంలోని పల్లె వ్యవసాయ క్షేత్రంలో ఆమె ఘాట్ వద్ద డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కుటుంబ సభ్యులు పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాలల చైర్మన్ పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి, వియాన్, వన్యా , మాజీ మంత్రి పల్లె వియ్యంకులు కేరళ మాజీ డిజిపి శంకర్ రెడ్డి ,ఆయన సతీమణి సౌభాగ్య రాణి,పల్లె కుటుంబ సభ్యులు ,బంధుమిత్రులతో కలిసి ఘన నివాళు లర్పించారు. అనంతరం అనంతపురం,
శ్రీ సత్యసాయి ఉమ్మడి జిల్లాల నుంచి ప్రముఖులు, ఎమ్మెల్యేలు ఎమ్మెఎస్ రాజు ,అమిలినేని సురేంద్రబాబు,ఎంపీ పార్థసారథి, సత్యసాయి టీడీపీ జిల్లా అధ్యక్షుడు అంజనప్ప,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, నగర మాజీ మేయర్ స్వరూప, డిప్యూటీ మేయర్ గంపన్న ,ఎడిసిసి బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి ,డిసిఎంఎస్ చైర్మన్ నెట్టెం వెంకటేష్, జిల్లా గ్రంధాలయ సంస్థల మాజీ చైర్మన్ గౌస్ మొద్దీన్,టీడీపీ క్రిస్టియన్ జిల్లా అధ్యక్షులు స్వామి దాస్, సింగల్ విండో అధ్యక్షులు సావినీటి సంఘం అధ్యక్షులు, పుట్టపర్తి నియోజవర్గ టీడీపీ ,బీజేపీ ,జన సేన,కాంగ్రెస్ ,వైసీపీ , బీఎస్పీ పార్టీల నాయకులు, కార్యకర్తలు అభిమానులు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

### ఆకట్టుకున్న పల్లె ఉమా చిత్ర ప్రదర్శన

పల్లె వ్యవసాయ క్షేత్రంలో పల్లె కుటుంబం సభ్యులు ఏర్పాటుచేసిన ఆమె జీవిత చరిత్రకు సంబంధించిన ఫోటో ప్రదర్శనను బాలాజీ ఎడ్యుకేషన్ సొసైటీ సిబ్బంది ఆధ్వర్యంలో ఎంతో చక్కగా ఏర్పాట్లు చేశారు. ఘాట్ వద్దకు విచ్చేసిన ప్రతి ఒక్కరిని ఈ ఫోటో ప్రదర్శన ఎంతో ఆకట్టుకుంది.

### భారీ ఎత్తున రక్తదాన శిబిరం

పల్లె వ్యవసాయ క్షేత్రంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో పుట్టపర్తి నియోజకవర్గం నుంచి టిడిపి శ్రేణులు పల్లె అభిమానులు సప్తగిరి ,బాలాజీ ,పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల విద్యా సంస్థల నుంచి విద్యార్థులు ,సిబ్బంది, మాజీ మంత్రి వ్యక్తిగత సిబ్బంది మోపురి సురేష్ మంజునాథ్ రెడ్డి హర్షద్ భాష, త్రిలోక్, టీడీపీ నాయకులు రమేష్ , బుట్టి నాగభూషణం, మహేశ్వర్ రెడ్డి,ప్రసాద్ రెడ్డి, సురేష్ తో పాటు పలువురు అభిమానులు రక్తదానం చేశారు.సిబ్బందికి కార్మికులకు పెద్ద ఎత్తున వస్త్ర దానం చేశారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీబాలాజీ విద్యాసంస్థలు, శ్రీ బాలాజీ ఎడ్యుకేషన్ సొసైటీ సిబ్బందికి, పివి కేకే ఇంజనీరింగ్ కళాశాలల సిబ్బందికి కళాశాలల నిర్మాణ కార్మికులకు పల్లె రఘునాథ్ రెడ్డి, పల్లె సింధూర రెడ్డి, వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి తదితరుల చేతుల మీదుగా వస్త్ర దానం చేశారు.

### పెద్ద ఎత్తున అన్నదానం

అనంతపురం సత్యసాయి ఉమ్మడి జిల్లాల నుంచి తరలివచ్చిన ప్రజలకు పల్లె రఘునాథ్ రెడ్డి కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు జగదీష్ కాటమయ్య వేమయ్య యాదవ్ జాఫర్ ,



నారాయణస్వామి, కేశవరెడ్డి శ్రీరాములు సిపిఎం పెద్దిరెడ్డి, రాభూపాల్ , నాగేంద్ర , నగర ప్రముఖ వైద్యులు సుధీంద్ర, రామ్మోహన్ , రాంప్రసాద్ , ఏపీపిఎస్ఎస్సి మాజీ చైర్మన్ వెంకట్రాం రెడ్డి, వైస్ చాన్సలర్లు హుసేన్ రెడ్డి, జేఎన్టీయూ రిజిస్టర్ కృష్ణయ్య, ఎస్ కే ,జేఎన్టీయూ ప్రొఫెసర్లు, తదితరులు పాల్గొన్నారు.

### విజయవంతంగా సేవా కార్యక్రమాలు నిర్వహించిన పీవీకేకే విద్యా సంస్థల ప్రిన్సిపాల్స్, సిబ్బంది

పీవీ కేకే విద్యాసంస్థల ప్రిన్సిపాల్స్ ఆధ్వర్యంలో సిబ్బంది పలు సేవా కార్యక్రమాలు అత్యంత విజయవంతంగా నిర్వహించారు. రక్తదాన శిబిరాన్ని పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ వైభవ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. విఐపిల ఆహ్వానం, భోజన ఏర్పాట్లను కళాశాలల ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, అనురాగ్ ,ప్రిన్సిపాల్స్ సుబ్బారావు, మన్మధేశ్వర్ రెడ్డి,సంతోష్ కుమార్ రెడ్డి, మనోహర్ రెడ్డి ,బండి రమేష్ బాబు, ధనుంజయ రెడ్డి, శర్మ, రాఘవేంద్ర, ప్రకాష్, డిగ్రీకళాశాల రమణ, ఇంతియాజ్ , కరీం, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చేస్తే కఠిన చర్యలు తప్పవు

### డి ఎం హెచ్ ఓ డా. ఈ.బి.దేవి హెచ్చరిక

**అనంతపురం వైద్యం, ఆగస్టు 30, (రిపబ్లిక్ న్యూస్):**
జిల్లాలో స్కానింగ్ సెంటర్లలో గర్భస్థ పిండలింగ నిర్ధారణ చేసినట్లు ఆరోపణలు రుజువైతే చట్టరీత్య కఠిన చర్యలు తప్పవని జిల్లావైద్య ఆరోగ్యశాఖ అధికారిణీ డా.ఈ.బి. దేవి హెచ్చరించారు. ఉదయం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలోని తన చాంబర్ లో జిల్లా స్థాయి గర్భస్థ పిండలింగ నిర్ధారణ కమిటీ సమావేశం డిఎంహెచ్ ఓ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ జిల్లాలో జరుగుతున్న భ్రూణ హత్యల గురించి ఆరాదీశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ప్రైవేటు ఆసుపత్రులు, ల్యాబ్ లు,డయాగ్నస్టిక్ సెంటర్ లు అనుమతి లేకుండా నిర్వహిస్తుంటే వాటిపై ప్రభుత్వ నిబంధన మేరకు చట్టరీత్యాచర్యలుతీసుకుంటామని హెచ్చరించారు. ముఖ్యంగాఎట్టి పరిస్థితుల్లో కూడా లింగ నిర్ధారణ పరీక్షలు జరపకూడదని చట్టాన్ని అతిక్రమిస్తే ఉపేక్షించేది లేదని డిఎంహెచ్ఓ స్పష్టం చేశారు. ఇంకా నిర్ధారణ కోసంప్రయత్నించినా లేదా ప్రోత్సహించినా అట్టి వారిపై కూడా చర్యలు తప్పవని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో ఉన్నటువంటి ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు గర్భవతులకు వైద్య సేవలు అందిస్తూ వారికి ఆడపిల్ల అయినా మగపిల్ల అయినా



సమానమే అని తెలియజేయాలన్నారు. అనంతరం వివిధ స్వచ్ఛంద సేవా సంస్థల భాగస్వామ్యంతో విస్తృతంగా వివిధ మాధ్యమాల ద్వారా ప్రచార అవగాహన కార్యక్రమాలు జిల్లాలో చేపట్టినట్లు తెలిపారు. అదేవిధంగా జిల్లాలో లింగ నిష్పత్తి కన్నా తక్కువగా ఉన్న అన్ని మండలాల్లో పటిష్టమైన ప్రణాళికలు రూపొందించి వాటన్నింటినీ ప్రతినెల సంబంధిత అధికారులకు ప్రగతి నివేదికలను తీసుకొని సమీక్షించడం జరుగుతున్నదని సమావేశంలో డి ఎం హెచ్ ఓ తెలిపారు. జిల్లాలో గర్భస్థ పిండలింగ నిర్ధారణను అరికట్టే క్రమంలో ఐసిడిఎస్, మెప్మా, పోలీసు, స్వచ్ఛంద సంస్థల సమన్వయ సహకారాలతో పటిష్ట చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్రజలు కూడా ఆడపిల్లల యొక్క ప్రాముఖ్యతను తెలుసుకోవాలని ఆయా కుటుంబ సభ్యులు లింగ నిర్ధారణ పరీక్షలు చేపట్టరాదని సూచించారు. ఇప్పటికే జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గర్భస్థ లింగ నిర్ధారణ చట్టంపై ప్రజలకు ఆకాశవాణి కేంద్రం ద్వారా సందేశాత్మకంగా అవగాహన కల్పించడం జరిగిందని తెలియజేశారు. కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి 08554-288234 ఫోన్ నెంబర్ ద్వారా ప్రత్యేకంగా ఒక సెల్ ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. సోషల్ మీడియా ద్వారా వీడియోను రూపొందించి చట్టం పై ప్రచారం కల్పిస్తున్నట్లు తెలిపారు. అనంతరం గత వారంలో ఆపరేషన్, అల్ట్రాసౌండ్ స్కాన్ సెంటర్ల తనిఖీ నివేదికలు సమర్పిస్తున్నట్లు పేర్కొన్నారు. పాఠశాలలు, కళాశాలలో విద్యార్థులకు కూడా లింగ నిర్ధారణ చట్టం ఆవశ్యకత గురించి అవగాహన కార్యక్రమాలు శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్నట్లుతెలిపారు. ఈ సమావేశంలో ప్రోగ్రామ్ అధికారులు డా.యుగంధర్,డా.అనుపమ, డా.నారాయణస్వామి, డా.శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ విష్ణుమూర్తి, సర్వజన ఆసుపత్రి చిన్నపిల్లల వైద్యులు డా.రవికుమార్, స్త్రీ వ్యాధి నిపుణులు డాక్టర్ పద్మశ్రీ, పాథ్యాలజీ నిపుణులు డా.దీప్తి,స్వచ్ఛంద సంస్థ ఆర్.డి. టి ప్రతినిధి డా. దుర్గేశ్ , రెడ్స్ సమస్థా అనిత,ఐసిడిఎస్ వెంకటేశ్వరి, డెమో త్యాగరాజు, డిప్యూటీ హెచ్ఈఓ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# భూ సేకరణ పనులపై దృష్టిని సారించాలి

### ఏజెంట్ స్పేస్ నందు డాక్యుమెంట్ అప్లోడ్ వేగవంతం చేయండి

### జిల్లా కలెక్టర్ డా. వినోద్ కుమార్ ,వి. ఐఏఎస్

**అనంతపురం కలెక్టరేట్, ఆగస్టు 30,(రిపబ్లిక్ న్యూస్):**
ఏజెంట్ స్పేస్ నందు డాక్యుమెంట్ అప్లోడ్, పిఎం కుసుమ్ యోజన పథకంలో భాగంగా పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు సంబంధించి భూసేకరణ పనులపై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా.వినోద్ కుమార్ .వి. ఐఎఎస్ అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి డీఆర్ఓ మాలోల, నియోజక వర్గ అధికారులు, ఆర్డీఓ లు, తహాశీల్దార్లు, ఎంపిడిఓ లు పలువురు జిల్లా అధికారులు,ఏపీ ఎస్పీడీసీఎల్ తదితరులతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పీఎం కుసుమ్, ఏజెంట్ స్పేస్ తదితర అంశాల పురోగతిపై సమీక్షించి పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పిఎం కుసుమ్ యువజన పథకం ఆవశ్యకత గురించి వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఈ పథకం ద్వారా రైతులు తమ పంటలను సాగు చేయడానికి సౌర శక్తిని ఉపయోగించుకునే విధంగా, వ్యవసాయ పద్ధతుల్లో అనేక మార్పులు ప్రయోజనాలు పొందేందుకు ఈ పథకం ఎంతగానో దోహదపడుతుందన్నారు. ముఖ్యంగా ఐదు కిలోమీటర్ల దగ్గరగా ఆయా ప్రాంతాల్లో విద్యుత్ సబ్ స్టేషన్ ఉన్నచోట భూసేకరణ పనులు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్లు నాణ్యతగా లోపాలు లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఏజెంట్ స్పేస్ పోర్టల్ నందు సంబంధిత శాఖలకు చెందిన పలు డాక్యుమెంట్లు అప్లోడ్ పనులను జాగ్రత్తగా త్వరితగతిన పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. 65 శాఖలకు లాగ్ ఇన్ ఐడి లు ఇవ్వడం జరిగిందని అందులో డేటా అప్లోడ్ చేసే విధంగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. మరిముఖ్యంగా అన్ని శాఖ అధికారులు ముఖ్యమైన ప్రత్యుత్తరాల లేఖలు, కోర్టు కేసులు, (సీనియర్ సిటిజనులకు సంబంధించినవి మినహాయింపు) ప్రభుత్వ జీవోలు, ప్రొసీడింగులు, సర్కులర్ లు, టెండర్లు, ఉద్యోగ ప్రకటనలు, పిజిఆర్ఎస్ ఫిర్యాదులు మరియు పరిష్కార లేఖలు, ఎండార్స్మెంట్స్ తదితర వాటిని ప్రతిరోజు 100కు పైగా అప్లోడ్ చేయాలని, అన్ని శాఖలకు సంబంధించి ఆయా శాఖల అధికారులు చర్యలు తీసుకుని త్వరిత గతిన అన్ని డాక్యుమెంట్లు అప్లోడ్ చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.





## కాటిపల్లి శ్రీనివాస్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన టి పి సి సి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు




**మెట్టుపల్లి :- ఆగస్టు 30, రిపబ్లిక్ న్యూస్.** మాజీ జడ్పిటిసి లక్ష్మి - శ్రీనివాస్ రెడ్డిల కుమారుడు శ్రీకర్ వాగులో గల్లంతయ్యాడు బుధవారం వినాయకుని తరలించే క్రమంలో పెద్దాపూర్ సమీపంలో ట్రాక్టర్ అదుపుతప్పి వాగులో పడిపోయింది ఈ ప్రమాదంలో నలుగురిలో ముగ్గురు సురక్షితంగా ప్రమాదం నుండి బయటపడగా శ్రీకర్ మాత్రం వాగులో గల్లంతయ్యాడు విషయం తెలుసుకున్న టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు మాజీ జడ్పిటిసి కుటుంబ సభ్యులను శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారు ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. వారితో వ్యవసాయ కమిటీ మార్కెట్ చైర్మన్ కూన గోవర్ధన్ కిసాన్ సెల్ జాయింట్ కోనేటర్ వాకిట్ సత్యం రెడ్డి మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబోదీన్ పాషా,టీపీసీసీ ఫిషర్మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ మండల అధ్యక్షులు కొమ్ముల చిన్న రెడ్డి నాయకులు నాగరాజ్ గిరిధర్ కల్లెడ గంగాధర్ రాజశేఖర్ రెడ్డి ఇప్పపెల్లి గణేష్ జాఫర్ అశోక్ రాహుల్ సమీర్ శ్రీకాంత్ రాజేందర్ వెంకటేష్ తదితరులు ఉన్నారు.

# ప్రజల మనసులో చెరగని ముద్ర “పరిటాల రవి”

## గొల్లపూడి టీడీపీ కార్యాలయం లో దేవినేని ఉమామహేశ్వరావు నివాళులు

**విజయవాడ రూరల్ (గొల్లపూడి), 30 ఆగస్టు (రిపబ్లిక్ న్యూస్)**
తెలుగుదేశం పార్టీ (టీడీపీ) దివంగత నేత, మాజీ మంత్రి పరిటాల రవీంద్ర జయంతిని పురస్కరించుకొని గొల్లపూడి లోని టీడీపీ కార్యాలయంలో ఘనంగా నివాళి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వ రావు పరిటాల రవి చిత్రపటానికి పూలమాల వేసి, ఆయన రాజకీయ, సామాజిక సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని, పరిటాల రవి ఆదర్శాలను కొనియాడారు. ఈ క్రమంలో దేవినేని ఉమామహేశ్వరావు మాట్లాడుతూ, “పరిటాల రవి ఒక సామాన్య కుటుంబం నుంచి వచ్చి, అసామాన్య రాజకీయ నాయకుడిగా ఎదిగారు. ఆయన ఫ్యాక్షన్ హింసకు వ్యతిరేకంగా పోరాడి, ప్రజల హక్కుల కోసం



అలుపెరగని కృషి చేశారు. ఆయన ఆదర్శాలు టీడీపీ కార్యకర్తలకు ఎల్లవేళలా స్ఫూర్తిగా నిలుస్తాయి” అని అన్నారు. పరిటాల రవి రాయలసీమలో సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటాన్ని, ఆయన చూపిన నీతి, నిజాయితీని కొనియాడారు. ఆయన ఆదర్శాలు పార్టీ కార్యకర్తలను ఉత్తేజపరుస్తాయని అభిప్రాయ పడ్డారు. ప్రస్థానం. పోరాటంపరిటాల రవి 1958 ఆగస్టు 30న అనంతపురం జిల్లా పెనుకొండలో జన్మించారు. కమ్యూనిస్టు నేపథ్యం ఉన్న కుటుంబంలో పుట్టిన రవి, తన తండ్రి పరిటాల శ్రీరాములు హత్య తర్వాత రాయలసీమలో ఫ్యాక్షన్ హింసకు వ్యతిరేకంగా గట్టిగా నిలిచారు. 1993లో టీడీపీలో చేరిన ఆయన, 1994, 1999, 2004 ఎన్నికల్లో పెనుకొండ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. కార్మిక శాఖ మంత్రిగా ఆయన చేసిన సేవలు రాయలసీమ ప్రజలకు ఎనలేని గుర్తింపునిచ్చాయి. అయితే, 2005 జనవరి 24న ప్రత్యర్థుల దాడిలో ఆయన దురదృష్ట వశాత్తూ హత్యకు గురయ్యారు. ఆయన మరణం తర్వాత భార్య పరిటాల సునీత రాజకీయ బాధ్యతలు స్వీకరించి, కూటమి ప్రభుత్వంలో రాప్తాడు ఎమ్మెల్యే గా సేవలు అందిస్తున్నారు.

# 13 డీఎస్సీలతో చంద్రబాబు నాయుడు చరిత్ర సృష్టించారు



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, ఆగస్టు30 (రిపబ్లిక్ న్యూస్)**
యువతకు ఇచ్చిన మాట ప్రకారం కూటమి ప్రభుత్వం 16,347 టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీ నిర్వహించిందని ప్రకటించారు. ప్రతీ ఏడాది మెగా డీఎస్సీ నిర్వహించి, యువ ఉపాధ్యాయులతో రాష్ట్ర విద్యారంగాన్ని దేశంలోనే అగ్రస్థానంలో నిలపడం ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో గత 14 నెలల్లో ఎన్నో సంస్కరణలు అమలవు తున్నాయని, విద్యార్థులకు మౌలిక వసతులు, సరైన స్టూడెంట్–టీచర్ రేషియో కల్పించేందుకు ఉపాధ్యాయ నియామకాలు కీలకమని వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన పాలనలో ఇప్పటివరకు 13 డీఎస్సీల ద్వారా 1,96,619 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసి చరిత్ర సృష్టించారు. ప్రస్తుతం విధుల్లో ఉన్న ఉపాధ్యాయుల్లో అధిక శాతం ఆయన హయాంలో నియమితులైన వారేనని గర్వంగా గుర్తు చేశారు.
గత జగన్ రెడ్డి ప్రభుత్వం మెగా డీఎస్సీ హామీ ఇచ్చి ఒక్క పోస్టు కూడా భర్తీ చేయకుండా విద్యా రంగాన్ని దెబ్బతీశిందని విమర్శించారు. ఉపాధ్యాయు లను మద్యం షాపుల వద్ద కాపలాగా పెట్టడం, మరుగు దొడ్ల శుభ్రం చేయించడం, మధ్యాహ్న భోజన పథక బాధ్యతలు అప్పగించడం ద్వారా గౌరవాన్ని కించపరిచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత విద్యా రంగాన్ని పునరుద్ధరించేందుకు నిర్ణయాత్మక చర్యలు తీసు కుందని, జగన్ పెట్టిన 24 అడ్డంకులు, కోర్టు కేసులు ఉన్నా లోకేష్ కృషితో మెగా డీఎస్సీ విజయవంతంగా పూర్తి చేశామని తాతయ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేక వెంకటేశ్వర్లు, మైనేని రాధాకృష్ణ, ధూళిపాళ్ల లక్ష్మణరావు, యానాల గోపిచంద్, కన్నెబోయిన రామలక్ష్మి, సంగెపు బుజ్జిబాబు, సూర్యదేవర రాంప్రసాద్, కర్ల జోజి, దువ్వల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.ం

# నందిగామలో గణేష్ మహోత్సవ వేడుకలు

## ప్రత్యేక పూజలు నిర్వహించిన నేతలు

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, ఆగస్టు30 (రిపబ్లిక్ న్యూస్)**
గణేష్ మహోత్సవ వేడుకలను పురస్కరించుకొని నందిగామ పట్టణం పండుగ వాతావరణం తో కళకళలాడుతోంది. ప్రధాన వీధులు, మార్కెట్లు, సెంటర్లు అన్నిచోట్లా గణనాథుడి పందిళ్లు ఆకట్టుకునేలా అలంకరించబడి భక్తులను ఆకర్షిస్తున్నాయి. ప్రజలు కుటుంబ సమేతంగా విగ్రహాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ ఆనందంగా గణపతి నవరాత్రుల ను జరుపుకుంటున్నారు.
నేతల సందర్శన %-% ప్రత్యేక పూజలుఈ సందర్భంలో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వ రావు, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణ కుమారి కూటమి నేతలతో కలిసి పట్టణంలోని రైతుపేట, వాసవి మార్కెట్ లో పలు గణేష్ పందిళ్లను సందర్శించారు. గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



**ఘన స్వాగతం పలికినకమిటీలు**
ఈ సందర్భంగా టిడిపి కార్యాలయం, వాసవి మార్కెట్ ప్రతినిధులు, గణపతి ఉత్సవ కమిటీ గాంధీ సెంటర్ సభ్యులు నేతలకు ఘన స్వాగతం పలికారు. పూలదండలు అలంకరించి నేతలను ఆహ్వా నించారు. అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. భక్తుల ఉత్సాహం పండుగ సందడి నేతల దర్శనం తో పందిళ్ల వద్ద భక్తులలో ఉత్సాహం వెల్లివిరిసింది. చిన్నా పెద్దా అందరూ పూజా కార్యక్ర మాలలో పాల్గొని గణనాథుడి కృపలభించాలని ప్రార్థించారు.





# పిఏసిఎస్ నూతన కార్యాలయ భవనాన్ని ప్రారంభించిన కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురాం





**ఎన్టీఆర్ జిల్లా తిరువూరు ఆగస్టు30 (రిపబ్లిక్ న్యూస్)**
తిరువూరు మండలం లక్ష్మీపురం లో 23 లక్షల నిధులతో నిర్మించిన పిఏసిఎస్ నూతన కార్యాలయ భవనాన్ని ప్రారంభిం చిన కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురాం, ఎమ్మెల్యే కొలికపూడి



శ్రీనివాసరావు. అనంతరం లక్ష్మీపురం పిఏసిఎస్ నూతన చైర్ పర్సన్ నెక్కలపు ప్రమీల కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించిన నెట్టెం రఘురాం, ఎమ్మెల్యే కొలికిపూడి శ్రీనివాసరావు. కార్యక్రమాన్ని ఉద్దేశించి కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురాం మాట్లాడుతూ కేంద్రంలో అమిత్ షా సహకార సంఘాలబలోపేతా నికి ఎంతో కృషి చేస్తున్నారని దానిలో భాగంగానే దేశంలోని అన్ని సొసైటీను కంప్యూటర్జేషన్ చేయటానికి అమిత్ షా పూను కున్నారని కృష్ణా సహకార సంఘంలో అన్ని సొసైటీలు కంప్యూటరైజేషన్ పూర్తి అయ్యి గ్రామీణ రైతులకు సేవ చేయటానికి మా సిబ్బంది సిద్దంగా ఉన్నారని గ్రామీణ ఆర్థిక బలాన్ని తగ్గించటానికి సొసైటీలు ఎంతో దోహదపడు తున్నాయని ఈ సందర్భంగా తెలియజేశారు. ఎమ్మెల్యే కొలికిపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ లక్ష్మీపురం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం 80 ఏళ్ల నాటి చరిత్ర కలిగిన సంఘం కావడం సంతోషం. ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు. లక్ష్మీపురం సహకార సంఘం లో 1033 మంది సభ్యులు ఉన్న సొసైటీ లో రాబోయే సంవత్సరానికి 80 ఏళ్ళు పూర్తి చేసుకొని సంబరా లకు సంసిద్ధం అవ్వాలని ఎమ్మెల్యే కొలిక్కిపూడి శ్రీనివాసరావు ఈ సందర్భంగా తెలియజేశారు.

# చేనేతకు చేయూత వస్త్ర వైభవానికి ప్రతీక

## - భారతీయ కళాత్మక నైపుణ్యానికి ఇండియన్ సిల్క్ గ్యాలరీ వేదిక
## - సిల్క్ ఎక్స్‌పోను ప్రారంభించిన కేశినేని జానకీ లక్ష్మి

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, ఆగస్టు30 (రిపబ్లిక్ న్యూస్)**
భారతీయ సంప్రదాయాల్లో పట్టు వస్త్రాలు ప్రత్యేక ముద్రను సంతరించుకున్నాయని. ఎంతోమంది కళాకారులు తమ కళా నైపుణ్యంతో రూపొందిం చిన పట్టు వస్త్రాలకు ఇండియన్ సిల్క్ గ్యాలరీ ఎక్స్‌పో వేదికైందని, నేతన్నలే నేరుగా అమ్మకాలు నిర్వహించడం ద్వారా బయటికంటే తక్కువ ధరకు వినియోగదారులకు అందుబాటులోకి వస్తున్నాయని కేశినేని జానకీ లక్ష్మి అన్నారు. కేంద్ర చేనేత, జౌళి శాఖ సహకారంతో ఇండియన్ సిల్క్ గ్యాలరీ ఎక్స్‌పో ఆధ్వర్యంలో స్థానిక ఏ కన్వెన్షన్ సెంటర్‌లో ఏర్పాటుచేసిన సిల్క్ ఎక్స్‌పోను శనివారం పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ సతీమణి కేశినేని జానకీ లక్ష్మి ప్రారంభించి పట్టు వస్త్రాల స్టాళ్లను తిలకించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వస్త్రాభిమాను లను అలరించేలా ఏర్పాటు చేసిన ఎక్స్‌పోతో బెనారసి, పశ్చిమబెంగాల్ బొటిక్ ఐటెమ్స్, టస్సార్ కాంత, చందేరి, కోటా, రాజ్‌కోట్ పటోలా, గద్వాల్, కళంకారి, కాంచీపురం, వెంకటగిరి, ఉప్పాడ జాంధానీ. ఇలా వివిధ కళాత్మక వస్త్రాలను ఒకే వేదికపై



వినియోగదారులకు అందుబాటులోకి తీసుకురావ డం అభినందనీయమన్నారు. దేశ వ్యాప్తంగా 14 వీవింగ్ క్లస్టర్ల పరిధిలోని కళాకారుల చేతిలో రూపుదిద్దుకున్న అత్యద్భుత మైన డిజైన్లకు ఈ ప్రదర్శన చిరునామాగా నిలుస్తోందని పేర్కొన్నారు. ఈ ఎగ్జిబిషన్ కమ్ సేల్‌ను నగర వస్త్ర ప్రియులు సద్వినియోగం చేసుకోవాలని కేశినేని జానకీ లక్ష్మి అన్నారు. ఇండియన్ సిల్క్ గ్యాలరీ ఎక్స్‌పో నిర్వాహకులు, సెంట్రల్ సిల్క్ బోర్డు విశ్రాంత డిప్యూటీ డైరెక్టర్ వై.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ గ్యాలరీ సెప్టెంబర్ 2వ తేదీ వరకు అందుబాటులో ఉంటుందని. ఈ ప్రదర్శనకు పెద్దఎత్తున వస్త్ర ప్రియులు వస్తున్నారని. 100 శాతం చేనేత వస్త్ర ఉత్పత్తులకు ఇది వేదిక అని తెలిపారు. వివాహాలు, దసరా, దీపావళి వంటి పండగల నేపథ్యంలో ఈ ప్రదర్శన నగర ప్రజలను విశేషంగా ఆకట్టుకుంటుందని పేర్కొన్నారు. దేశంలో ఒక్కో ప్రాంత కళాకారులది ఒక్కో అద్భుత శైలి అని. అన్ని ప్రాంతాల కళాకారుల చేతిలో తయారైన వస్త్రాలను ఒకేచోట అందుబాటులో ఉంచడం ద్వారా ఆయా ప్రాంతాల నేత






కళాకారులను ప్రోత్సహించ డంతో పాటు వస్త్ర ప్రియులకు తక్కువ ధరల్లో మంచి వస్త్రాలను అందించేందుకు దోహదం చేస్తుందన్నారు. ఇలాంటి వస్త్రాలకు మద్ద తివ్వడం ద్వారా మన ఘన చేనేత వైభవాన్ని భావి తరాలకు వారసత్వ సంపదగా అందించేందుకు వీలవుతుందని వై.శ్రీనివాసరావు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఇండియన్ సిల్క్ గ్యాలరీ ఎక్స్‌పో బ్రాండ్ అంబా సిడర్ పి.దీపిక, మహిళా పారిశ్రామికవేత్త సజ్జా మంజుల తదితరులు పాల్గొన్నారు.

# సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ డిమాండ్లు




**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, ఆగస్టు30 (రిపబ్లిక్ న్యూస్)**
సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ సిఐటియు నందిగామ మండల 9వ మహాసభ ఎస్ టి యు భవనంలో ఆదూరి సుశీల అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ సి హెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో అంగనవాడి, ఆశ, మున్సిపల్ కార్మికులు, మధ్యాహ్న భోజన కార్మికుల, వీఆర్ఏల సమస్యలపై, స్కూల్ స్వీపర్స్, కనీస వేతనాలు పెరిగిన ధరలకు అనుగుణంగా ఇవ్వాలని. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక చట్టాల్లో మార్పులు చేస్తా ఉన్నాయి. కార్మిక చట్టాలపై కార్మికులందరి ఐక్యంగా ఉండి పోరాటం చేయాలి. కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ లో పనిచేస్తున్న కార్మికులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయాలి.
అంగన్వాడి ఆశ వర్కర్స్ కి పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలి. అంగన్వాడి ఆశ వర్కర్ల అదనపు పని చేయించ రాదు. అనంతరం నందిగామ సిఐటియు నూతన మండల కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. నందిగామ సిఐటియు మండల కార్యదర్శిగా కే గోపాల్ ఎన్నికయ్యారు. అధ్యక్షురాలుగా ఆదూరు సుశీల, కోశాధికారిగా టి తిరుమల దేవి, ఉపాధ్యక్షు డిగా దాసవరకు సైదా, ఉపాధ్య క్షులుగా కె.సరళ, కార్యదర్శిగా వెంకట్రావమ్మ, ఉపాధ్యక్షులుగా వి ఏసోబు, కమిటీ సభ్యులుగా పి మాణిక్యం, షేక్ హస్సన్, కర్రీ వెంకటేశ్వరరావు, బి.లాజర్, కుక్కల శీను, లక్ష్మి తదితరులు నూతన కమిటీగా ఎన్నికయ్యారు.

# పారిశ్రామిక సేవలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలి

## - ఈజ్ ఆఫ్ డూయింగ్, స్పీడ్ ఆఫ్ డూయింగ్‌లో జిల్లాను అగ్రగామిగా నిలపాలి
## - అన్ని విధాలా మద్దతు.. పెద్దఎత్తున పెట్టుబడులతో ముందుకు రావాలి
## - డీఐఈపీసీ సమావేశంలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, ఆగస్టు30 (రిపబ్లిక్ న్యూస్)**
పారిశ్రామిక రంగానికి సంబం ధించి సమన్వయ శాఖలు అందించే అన్ని సేవలపైనా యూజర్లకు పూర్తిస్థాయిలో అవగాహన పెంపొందించాలని. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తో పాటు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లోనూ జిల్లాను అగ్రగా మిగా నిలిపేందుకు అధికారులు కృషిచేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. శనివారం కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన జిల్లా పరిశ్రమలు, ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ (డీఐఈపీసీ) సమావేశం జరిగింది. తొలుత రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతా ల్లో వ్యాపార అనుకూల వాతా వరణాన్ని ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వ డిపార్ట్‌మెంట్ ఫర్ ప్రమోషన్ ఆఫ్ ఇండస్ట్రీ అండ్ ఇంటర్నల్ ట్రేడ్ (డీపీఐఐటీ) నిర్వహించే బీఆర్ఏపీ–2024 సర్వేపై పారిశ్రామిక వర్గాలకు అవగాహన




కల్పించారు. రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతా లకు ర్యాంకింగ్స్ ఇచ్చే విధానాన్ని, పరామితులను క్షుణ్ణంగా వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మాట్లాడుతూ ర్యాంకింగ్‌ను మెరుగుపరి చేందుకు వీలుగా ప్రతి శాఖా తమశాఖ ద్వారా సేవలు పొందిన వారికి సింగిల్ విండో వ్యవస్థతో పాటు వివిధ ఆన్‌లైన్ సేవలు వంటివాటిపై పూర్తి స్థాయిలో అవగాహన పెంపొం దించాలన్నారు. ముఖ్యమంగా కమర్షియల్ ట్యాక్స్, లేబర్ డిపార్టుమెంట్, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్, పరిశ్రమలు–వాణిజ్యం తదితర శాఖలు దీనిపై దృష్టి పెట్టాలన్నారు. వివిధ అనుమ తులకు సంబంధించి ఈ ఏడాది ఏప్రిల్ 1 నుంచి ఆగస్టు 29 వరకు సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా 2,958 దరఖాస్తులు రాగా 2,921 దరఖాస్తులు పరిష్కారమయ్యాయని, మిగిలిన వాటిని నిర్దేశ గడువు లోగా పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా వివిధ పారిశ్రామిక అభివృద్ధి విధానాల కింద పది క్లెయిమ్ లకు రూ.1.52 కోట్ల మేర పారిశ్రామిక ప్రోత్సాహకాలకు కమిటీ ఆమోదం తెలిపింది. పరిశ్రమల ఏర్పాటుకు అత్యుత్తమ వాతావరణం రాష్ట్రంలో ఉందని. ఔత్సా హికులు పెద్దఎత్తున పెట్టుబడులతో ముందుకు రావాలన్నారు. 2025–26కు సంబంధించి పీఎంఈజీపీ, పీఎం విశ్వకర్మ పథకాల అమల్లో పురోగతిని కమిటీలో చర్చించి. దరఖాస్తులను త్వరిగతిన పరిష్కరించేందుకు, యూనిట్ల ప్రారంభానికి కలెక్టర్ లక్ష్మీశ దిశానిర్దేశం చేశారు. రైజింగ్ అండ్ యాక్సిలరేటింగ్ ఎంఎస్ఎంఈ పెర్ఫార్మెన్స్ (ర్యాంప్)కు సంబంధించి మండల ప్రధాన కేంద్రాల్లో షెడ్యూల్ ప్రకారం ఉద్యమ్ రిజిస్ట్రేషన్ వర్క్‌షాప్‌లను నిర్వహించాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి ఆర్.వెంకటరావు, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ కె.బాబ్జి, ఎల్‌డీఎం కె.ప్రియాంక, పీసీబీ ఈఈ పి.శ్రీనివాసరావు, వివిధ శాఖల అధికారులు, పారిశ్రామిక అసోసియేషన్ల ప్రతినిధులు, సర్వీస్ యూజర్లు తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గా వేల్పుల రణధీర్

## కో-కో ఆర్డినేటర్ గా ఎం.ఏ అబ్దుల్ నవీద్ ల నియామకం



**కోరుట్ల టౌన్, ఆగస్ట్ 30 (రిపబ్లిక్ న్యూస్)** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ల నియామకాన్ని శనివారం రోజున విడుదల చేశారు. కోరుట్ల మండలం యూత్ కాంగ్రెస్ కోఆర్డినేటర్ గా ఐలాపూర్ గ్రామానికి చెందిన వేల్పుల రణధీర్, కో కో ఆర్డినేటర్ గా కోరుట్ల పట్టణానికి చెందిన ఎం,ఏ అబ్దుల్ నవీద్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా నియామకమైన రణధీర్, అబ్దుల్ నవీద్ లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో యూత్ కాంగ్రెస్ బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామని, యువజన కాంగ్రెస్ విభాగంలో సోషల్ మీడియాను మరింత పటిష్టంగా తయారు చేస్తూ, ప్రతిపక్షాలు చేసే అసత్య ప్రచారాలను ఎప్పటికప్పుడు తిప్పికొడుతూ, పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని అన్నారు. తమ నియామకానికి సహకరించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు, కాంగ్రెస్ పార్టీ కోరుట్ల మండల అధ్యక్షులు కొంతం రాజం, పట్టణ అధ్యక్షులు తిరుమల గంగాధర్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## నేషనల్ ఇన్స్పైర్ స్కాలర్ షిప్ కు మ్యాస్ట్రో విద్యార్థుల ఎంపిక



**కోరుట్ల టౌన్, ఆగస్ట్ 30 (రిపబ్లిక్ న్యూస్)** కోరుట్ల పట్టణంలోని మ్యాస్ట్రో జూనియర్ కళాశాలకు చెందిన నలుగురు విద్యార్థులు దేశ వ్యాప్తంగా సైన్స్ విద్యార్థులకు అందించే నేషనల్ ఇన్స్పైర్ స్కాలర్ షిప్ కు ఎంపికైనట్లు కళాశాల కరస్పాండెంట్ ఆకుల రాజేష్ శనివారం తెలిపారు. సంకోజి నిహారిక (993), సత్తి సీతా రెడ్డి (992), సాయిస్తా న్యూరెన్ (992), గుండవేణి సుష్మశ్రీ ట988) లు స్కాలర్ షిప్ కు ఎంపికైనట్లు తెలిపారు. స్కాలర్ షిప్ కు ఎంపికైన ప్రతి విద్యార్థి సంవత్సరానికి 80,000 రూపాయల చొప్పున 04 లక్షల రూపాయలు పొందుతారని తెలిపారు. ఈ సందర్భంగా స్కాలర్ షిప్ కు ఎంపికైన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ ఆకుల రాజేష్, అధ్యాపక బృందం అభినందించారు.

# వైన్స్ టెండర్లలో ఆరె కటికెలకు 30 శాతం రిజర్వేషన్ కల్పించాలి



**కోరుట్ల టౌన్, ఆగస్ట్ 30 (రిపబ్లిక్ న్యూస్)** ప్రభుత్వం నిర్వహిస్తున్న వైన్స్ టెండర్లలో ఆరె కటికె కులానికి 30 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరుట్ల ఆరె కటిక నాయకులు డిమాండ్ చేశారు. శనివారం కోరుట్ల పట్టణంలోని ఆరె కటిక సంఘ భవనంలో జరిగిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ హైదరాబాద్ దూలిపేట, నిజామాబాద్ ప్రాంతాల్లో గతంలో ఆరె కటికలు మాంస వృత్తితో పాటు సారా విక్రయిస్తూ జీవనోపాధి గడిపేవారని, ప్రభుత్వం సారాను నిషేధించడంతో మాంస వృత్తిపై జీవన ఉపాధి సాగించడం భారంగా మారిందన్నారు. సారా వృత్తి లేని వారికి ప్రభుత్వం రిజర్వేషన్లు కల్పించడం జరిగింది కానీ, సారా వృత్తి జీవనోపాధి కలిగి ఉన్న ఆరెకటికలకు గత ప్రభుత్వం రిజర్వేషన్లు కల్పించకపోవడం శోచనీయమన్నారు. ప్రభుత్వం వెనుకబడి ఉన్న ఆరికటికే కులస్తులను గుర్తించి వైన్స్ టెండర్లలో రిజర్వేషన్ కల్పించి ఆదుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ఆరె కటిక సంఘ జిల్లా అధ్యక్షుడు గొడికె అశోక్, పట్టణ అధ్యక్షుడు రాజు, మోహన్ రాములు, శ్రీనివాస్, రాకేష్, నాగరాజు, మహేందర్, రాజన్న, రమేష్, వంశీ, శంకర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారుల కోసం పిఓసిఎస్ఓ చట్టం

## - జిల్లా సంక్షేమ అధికారి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 31రిపబ్లిక్ న్యూస్** నారాయణఖేడ్ పెంచుకోవాలని నిజాంపేట్ మండల కేంద్రంలోనిజాంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన బేటి బచావో- బేటి పడావో అవగాహన కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి లలిత కుమారి మాట్లాడుతూ, చిన్నారుల రక్షణ కోసం ప్రభుత్వం %ూూజుూూ% (ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్ ఫ్రం సెక్సువల్ అఫైర్ నెస్ యాక్ట్-2012) చట్టాన్ని అమలు చేస్తుందని తెలిపారు. పిల్లల రక్షణలో అప్రమత్తంగా ఉండాలని ఆమె విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.

# రోడ్డు లేక తండా వాసులు ఆందోళన

## మా తండా కి ఎమ్మెల్యే రావాలని డిమాండ్





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 31రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి తమ గ్రామానికి రావాలని కోరుతూ కంగి మండలం సాదు తండా వాసులు శనివారం ఆందోళన చేపట్టారు. రోడ్డు లేక నిత్యం అవస్థలు పడుతున్నామని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని మర్చిపోయారని వారు ఆరోపించారు. అత్యవసర ఆరోగ్య సమస్యలు తలెత్తినప్పుడు రోడ్డు లేక అంబులెన్స్ కూడా వెళ్లలేని పరిస్థితి ఉందని, దీనివల్ల ప్రాణాలు పోయే ప్రమాదం ఉందని తండా వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు నిర్మాణం చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.

# ఓటరు జాబితా సరిచేయండి



**రాయికల్ రురల్ ఆగష్టు 30 (రిపబ్లిక్ న్యూస్)**
రాయికల్ మండలంలోని మైతాపూర్ గ్రామంలో ప్రదర్శించిన ఓటరు జాబితాలో కొంతమంది చనిపోయిన వ్యక్తుల పేర్లు మరియు కొంతమంది ఓటర్ల పేర్లు రెండు చోట్ల (డబుల్) వచ్చినందున వాటిని తొలగించి ఓటర్ జాబితాను మరొకసారి పరిశీలించి తుది ఓటర్ జాబితాను ప్రదర్శించాలి అని కాంగ్రెస్ నాయకులు తలారి రాజేష్ రాయికల్ మండల ఎంపీడీఓ చిరంజీవి కి వినతి పత్రాన్ని అందజేశారు

### కథలాపూర్ బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో

## రాహుల్ గాంధీ దిష్టి బొమ్మ దగ్ధం



**కోరుట్ల టౌన్, ఆగస్ట్ 30 (రిపబ్లిక్ న్యూస్)** బీహార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధాని నరేంద్ర మోడీ తల్లిని అవహేళన చేసి మాట్లాడిన సందర్భంగా కథలాపూర్ బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు శనివారం రాహుల్ గాంధీ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు మల్యాల మారుతి, జిల్లా ఉపాధ్యక్షులు రాచమడుగు వెంకటేశ్వరావు, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ కథలాపూర్ మహేష్, ప్రధాన కార్యదర్శి గడ్డం జీవన్ రెడ్డి ఉపాధ్యక్షులు, అల్లొట్ ప్రమోద్, బీజేవైఎం నాయకులు కాసోజు ప్రతాప్, మల్యాల శ్రీకర్, రాజేందర్, ప్రమోద్, భూమేష్, రాజేష్ పాల్గొన్నారు.

# కళ్యాణ మండప నిర్మాణానికి ఎంపీ నిధులు విడుదల





**రాయికల్ రురల్ ఆగష్టు 30 (రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల్ జిల్లాలోని రాయికల్ మండల్ రామాజీపేట గ్రామంలోని రామాలయ గుడికి అవసరమైన కళ్యాణ మండప నిర్మాణానికి నిజామాబాద్ ఎంపీ అరవింద్ మూడు లక్షల రూపాయల నిధుల విడుదల చేశారు. ఆలయ చైర్మన్ కోల రాజుకి ప్రెసిడెంట్ కాపీని బిజెపి మండల అధ్యక్షుడు ఆకుల మహేష్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ లు అనుపురం సత్యం గౌడ్, బెజ్జంకి మోహన్, మాజీ ఉపసర్పంచ్ లు ఆర్మూరి నరేందర్, హరీష్ రావు, బీజేపీ గ్రామ శాఖ అధ్యక్షుడు బోయిని నరేందర్, బీజేపీ మండల ఉపాధ్యక్షుడు వట్టిమల్ల శ్రీనివాస్ ఆలయ కమిటీ మెంబర్లు ఐలేని గంగారెడ్డి, గుజ్జుల మోహన్ రెడ్డి,కోల శంకర్, శేఖర్ రెడ్డి, భీమ రెడ్డి, నాయకులు పెళ్ళికొండ రవి, గంగారెడ్డి, నాయకులు పాల్గొన్నారు

# నాగేంద్రయ్య ను పరామర్శించిన బీఆర్ఎస్ నాయకుడు రాజు పటేల్



**బషీరాబాద్ ఆగష్టు 30 (ప్రజా రిపబ్లిక్ )**
క్యాద్గిరా మాజీ ఎంపిటిసి నాగేంద్రయ్య గుండెకు సంబందించిన స్టెంట్ వేసుకోవడం వల్ల ఆయనను బషీరాబాద్ మండల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు నర్సిరెడ్డి (రాజు పటేల్ ) శుక్రవారం ఆయన నివాసం లో కలిసి ఆరోగ్య విషయాలు తెలుసుకొని త్వరగా కోలుకొవాలని ఆకాంక్షిచారు. వీరితో పాటు పార్టీ నాయకులు అనంతయ్య, రంగారెడ్డి, శరణప్ప, గోపాల్, భీమ్ రెడ్డి, షిండే రాజు తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి నది ప్రాంతాన్ని సందర్శించిన జువ్వాడి కృష్ణారావు



**కోరుట్ల టౌన్, ఆగస్ట్ 30 (రిపబ్లిక్ న్యూస్)** కోరుట్ల నియోజకవర్గం మల్లాపూర్ మండలంలోని ధాంరాజు పల్లి, వాల్గొండ గ్రామాలను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు శనివారం సందర్శించి, ఆయా గ్రామాల ప్రజలతో మాట్లాడారు. గోదావరి నది ఉదృత ప్రవాహం దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధికారులు ఎల్లవేళలా అందుబాటులో ఉండి ఆస్తి, ప్రాణనష్టం జరగకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు ఇట్టిడి నారాయణరెడ్డి, మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పూట శ్రీనివాస్ రెడ్డి, అధ్యక్షులు నరసయ్య, గాజుల రాజారెడ్డి, జమాల్, నల్ల బాపురెడ్డి తదితరులు ఉన్నారు.

# అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

### మాజీ ఎమ్మెల్లే నారాయణ్ రావు, పీఏసీఎస్ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ చెరో 5000 సహాయం



ఆర్థిక సహాయం అందజేస్తున్న అజయ్ ప్రసాద్ సభ్యులు



ఆర్థిక సహాయం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే నారాయణ రావు మహారాజ్ సభ్యులు

**బషీరాబాద్ ఆగష్టు 30( ప్రజా రిపబ్లిక్)**
బషీరాబాద్ మండల కేంద్రంలోని ఇంద్రనగర్ కాలనీ కి చెందిన భారత్ మృతి చెందిన సమాచారం తెలిసుకున్న మాజీ ఎమ్మెల్యే నారాయణ రావు మహారాజ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ మృతుడి కుటుంబానికి అంత్యక్రియలకు చెరో 5000 రూపాయలను ఇవ్వడం జరిగింది.. ఈ కార్యక్రమం లో నాయకులు పవన్ ఠాకూర్, సాయిలు గౌడ్, నర్సింలు, శ్రవణ్, డా. నర్సింలు, యాదు, రియాజ్, శేఖర్, బోనప్ప, షేక్ శభాష్, రాము నాయక్, సాబయ్య తదితరులు ఉన్నారు.

# యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ , కో కో ఆర్డినేటర్స్ ల నియామకం

### జిల్లా యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గా బొద్దుల శివ కుమార్



జగిత్యాల్ జిల్లా యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ బొద్దుల శివ కుమార్



రాయికల్ మండల్ యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ప్రహ్లద హరీష్



రాయికల్ మండల్ యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఎండి సజ్జన్

**రాయికల్ పట్టణం. ఆగస్టు 30.( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల్ జిల్లా యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్స్ మరియు కో కో ఆర్డినేటర్స్ గా శుక్రవారం నియామకాలు జరిగాయి ఇందులో రాయికల్ యువకులకు చోటు దక్కడం రాయికల్ మండల్ కాంగ్రెస్ నాయకులకు మరియు యువజన కాంగ్రెస్ నాయకుల్లో ఉత్సాహం నింపింది ఈ సందర్భంగా జగిత్యాల్ జిల్లా యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గా రాయికల్ పట్టణానికి చెందిన యువకుడు బొద్దుల శివ కుమార్ మరియు రాయికల్ మండల్ కో ఆర్డినేటర్ గా ప్రహ్లద హరీష్ కుమార్ కో కో ఆర్డినేటర్ గా ఎండి సజ్జన్ గా తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడీ గారు శనివారం ప్రకటనలో తెలిపారు మరియు ఈ సందర్భంగా రాయికల్ మండల్ మరియు పట్టణంలో నాయకులు మరియు జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు మరియు రాయికల్ మండల్ యువజన కాంగ్రెస్ నాయకులు హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు

# జోగన్ పల్లి ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదానం





**కోరుట్ల టౌన్, ఆగస్ట్ 30 (రిపబ్లిక్ న్యూస్)** కోరుట్ల మండలం జోగన్ పల్లి గ్రామంలో శనివారం రోజున వినాయక నవరోత్సవాల భాగంగా ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయకుని వద్ద కుంకుమ పూజ, అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు హాజరై, వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టడం ఎంతో సంతృప్తిని ఇచ్చిందని, ఇట్టి అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి సహకరించిన దాతలు అందరికీ సైదు గంగాధర్ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాళ్ళ సత్యనారాయణ, కోరుట్ల పట్టణ అధ్యక్షులు తిరుమల గంగాధర్, కోరుట్ల నియోజకవర్గ మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజేష్, కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇంద్రాల హరీష్, కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ మాజీ ఉపాధ్యక్షులు సైదు గంగాధర్, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తేలు రాజ్ కుమార్, ఆదర్శ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# యాదవ చారిటబుల్ ట్రస్ట్, కార్యవర్గం ఎన్నిక

## అధ్యక్షులు గా మారం తిరుపతి




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ఆగష్టు 30(రిపబ్లిక్ న్యూస్)**
పెద్దపల్లి జిల్లా కేంద్రం శాంతినగర్ లో యాదవ్ చారిటబుల్ ట్రస్ట్ కేంద్ర కార్యాలయంలో యాదవ చారిటబుల్ ట్రస్ట్, పెద్దపల్లి కి సంబంధించిన కార్యవర్గ ఎన్నికను సభ్యుల సమక్షంలో ఎన్నుకున్నారు ఈ ఎన్నికలలో 34 మంది సభ్యులకు గాను 31 మంది సభ్యులు ప్రత్యక్షంగా కార్యవర్గ ఎన్నికలో పాల్గొన్నారని, ప్రధాన ఎన్నికల అధికారి నుచ్చు శ్రీనివాస్ యాదవ్ మరియు సహాయ ఎన్నికల అధికారి పడాల సత్యనారాయణ సంయుక్తంగా ప్రకటన విడుదల చేశారు. యాదవ చారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడిగా మారం తిరుపతి యాదవ్, ఉపాధ్యక్షుడిగా చిలారపు పర్వతాలు, ప్రధాన కార్యదర్శిగా గొడుగు రాజకొమురయ్య, ఉప కార్యదర్శిగా పర్శ బక్కయ్య, కోశాధికారిగా మేకల మల్లేశం గార్లు ఏకగ్రీవంగా ఎన్నికైనారని, ఎన్నికైన కమిటీ కి తమ్మడబోయిన ఓదెల యాదవ్ ను ట్రస్ట్ గౌరవాధ్యక్షుడిగా నియమించుకున్నారువీరితో పాటు గౌరవ ట్రస్టీలుగా గంట రాములు, సంధనవేని రాజేందర్, పెగడ రమేష్, ధారబోయిన నరసింహం, బత్తిని లక్ష్మయ్య, మేకల కొమురయ్య, సల్వాల సుమలత, తాత రాజు యాదవ్ మల్లెత్తుల నాగరాజు లు ఎన్నికయినట్లు ఎన్నికల అధికారి తెలిపారు. ఎన్నికైన కార్యవర్గానికి ఎన్నిక ధ్రువీకరణ పత్రాలను ప్రధాన ఎన్నికల అధికారి నుచ్చు శ్రీనివాస్ అందజేశారు.
నూతనంగా ఎన్నికైన ట్రస్ట్ అధ్యక్షుడు మారం తిరుపతి యాదవ్ మాట్లాడుతూ మా అందరి ఎన్నికలకు సహకరించిన యాదవ సంఘం పెద్దలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఎన్నికల్లో పాల్గొని ఎన్నికను ఏకగ్రీవం చేసిన ట్రస్ట్ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఆయన అన్నారు ఈ కార్యక్రమం లో ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు

# విఘ్నేశ్వరుడి కృప తో ప్రజలు సుభిక్షంగా ఉండాలి

## రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్ పటేల్ - అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్న శుభప్రద్ పటేల్





**తాండూరు ఆగస్టు 30 (రిపబ్లిక్ న్యూస్)**
వినాయకుడి కృప ప్రజలందరూ పైన ఉండాలని దేవుని ప్రార్థించినట్లుగారాష్ట్ర బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్ పటేల్ అన్నారు. శనివారం తాండూరు లో వినాయక ఉత్సవాలు లలో ఆయన పాల్గొన్నారు. పట్టణం లోని ధనగర్ గల్లీ ఏర్పాటు చేసిన శ్రీ వినాయక ఉత్సవ సమితి వినాయక మండపం లో గణనాథునికి పూజలు నిర్వహించారు. అనంతరం వినాయక మండపం వారు నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు . ఈ సందర్భంగా శుభప్రద్ పటేల్ మాట్లాడుతూ.. తాండూరు ప్రజలు వినాయకుడి కృపతో క్షేమంగా ఉండాలని కోరుకున్నా అని తెలిపారు .వ్యాపార రంగంలో లాభాలు చేకూరాలని..సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని ,తాండూర్ ప్రజలు విఘ్నాలు అని విగ్నేశ్వరుడు దూరం చేయాలనీ భగవంతుని ప్రార్థించినట్లుగా తెలిపారు . అనంతరం గాంధీ నగర్ , సీసీఐ కాలనీ , సౌరమ్మ దేవాలయం ఏర్పాటు చేసిన గణనాథులు దర్శించుకొన్నారు ఈ సందర్భంగా ఉత్సవ సమితి వారు శుభప్రద్ పటేల్ ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హిందూ ఉత్సవ సమితి అధ్యక్షురాలు స్వప్న పరిమళ , కోశాధికారి రొంపల్లి సంతోష్ , మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి నాయకులు భాను , సాయి , మనోహర్ , నరేష్ గౌడ్ , దత్తు , గణేష్ ముదిరాజ్ , హరీష్ తదితరులు ఉన్నారు

# తల్లిదండ్రులకు అపురూప గౌరవం..!

### పాదపూజ, తులాభారం చేసిన సంతానం
### సంస్కృతికి గౌరవం తెచ్చిన ఆకుల కుటుంబం
### శుభాశీస్సులు తెలిపిన శ్రేయోభిలాషులు, బంధువులు




**తాండూరు ఆగస్టు 30 (రిపబ్లిక్ న్యూస్)** తల్లిదండ్రులను మించిన దైవం లేదని చాటి చెప్పారు ఆకుల కుటుంబ సభ్యులు. తాండూరు పట్టణానికి చెందిన ఆకుల సుదర్శన్ సులోచన దంపతులకు అపురూప గౌరవం దక్కింది. జన్మనిచ్చిన తల్లిదండ్రులైన సుదర్శన్ సులోచన కు వారి సంతానం పాదపూజ, తులాభారం నిర్వహించి సంస్కృతిని చాటుకున్నారు.కార్యక్రమానికి హాజరైన ఆకుల కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు బంధువులు వారి ఔనత్యానికి శుభాశీస్సులు అందించారు. తాండూరు పట్టణం సాయిపూర్ ప్రాంతానికి చెందిన మాజీ వీఆర్వో ఆకుల సుదర్శన్ ఆయన సతీమణి ఆకుల సులోచన కు ముగ్గురు సంతానం. వీరిలో కొడుకు శ్రీకాంత్– మౌనిక, పెద్ద కూతురు శ్రీవాణి – రాజేందర్,చిన్న కూతురు శ్రీలత –బాల మణికంఠలు ఉన్నారు. అయితే శనివారం ఆకుల సుదర్శన్ కు తాండూరు పట్టణం లోని శ్రీ కన్వెన్షన్ హాల్లో దంపతులు సుదర్శన్ సులోచనకు వారి సంతానం
కుటుంబ సమేతంగా తల్లిదండ్రులకు వైభవంగా పాదపూజ. తులాభారం నిర్వహించారు. తల్లిదండ్రులను మించిన దైవం లేదని చాటి చెబుతున్న ధర్మశాస్త్రం మేరకు వారు తల్లిదండ్రులకు పూజలు, తులాభారం నిర్వహించడంతో సంస్కృతిపై గౌరవాన్ని పెంచింది. దీంతో కార్యక్రమానికి వచ్చిన ప్రతి ఒక్కరు ఆశీస్సులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# పరామర్శించిన నారాయణ ఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 31రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గంలోని మనూర్ మండలం ఎల్గోయి గ్రామానికి చెందిన షమీమ్ బి భర్త ఉస్మాన్ మియా బ్రెయిన్ లో బ్లడ్ క్లాట్ అయ్యి ఉస్మానియా హాస్పిటల్ హైదరాబాద్ యందు చికిత్స పొందుతున్నందున విషయం తెలుసుకుని ఆసుపత్రికి వెళ్లి వారి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకుని వారికి ధైర్యాన్ని చెప్పి వారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితో పాటు ఏల్గోయి మాజీ సర్పంచ్ మరియు బి ఆర్ యస్ పార్టీ మనూర్ మండల అధ్యక్షులు విఠల్ రావు పటేల్, మోహన్ రావు, వెంకట్ రావు, దిలీప్ రావు తదితరులు వున్నారు.



# కల్హేర్ మండలంలోని సమస్యలు పరిష్కరించాలని తహాశీల్దార్ శివప్రసాద్ కు వినతి అందించిన బిజెపి మండల అధ్యక్షులు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 31రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖే నియోజకవర్గం కల్హేర్ మండలంలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బీజేపీ ఆధ్వర్యంలో తహశీల్దార్ శివప్రసాదు శనివారం వినతిపత్రం సమర్పించారు. మండల అధ్యక్షుడు అనిల్ రెడ్డి మాట్లాడుతూ.. మండలంలో రోడ్ల సమస్య తీవ్రంగా ఉందని చెప్పారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

# షిటీం నిర్వహణ ,చట్టాల పై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

### - డిఎస్పీ బాలకృష్ణ రెడ్డి




**తాండూరు ఆగస్టు 30 (రిపబ్లిక్ న్యూస్)**
బాల్యం నుంచే విద్యార్థులు చట్టంపై అవగాహన కలిగి ఉండాలని తాండూరు డీఎస్పీ బాలకృష్ణారెడ్డి అన్నారు. శనివారం తాండూరు పట్టణం హైదరాబాద్ రోడ్డు మార్గంలోని తెలంగాణ మైనార్టీ బాలికల స్కూల్, కాలేజీలో న్యాయ విజ్ఞాన సదస్సు, షి టీం నిర్వహణ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి తాండూరు డీఎస్పీ బాలకృష్ణారెడ్డి హాజరై మాట్లాడుతూ..బాలికలకు చట్టాలపై అవగాహన ఉండాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు. బాల్య వివాహాలు చేయడం చట్టరిత్యా నేరమని , విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని అన్నారు. ఎవరైనా వేధింపులకు గురైతే షీటీంను సంప్రదించాలని. షీటీం సేవలను సద్వినియం చేసుకోవాలని అన్నారు.అదేవిధంగా ప్యానల్ న్యాయవాధులు జిలాని, వెంకటేశ్వర్, ఆనంద్ లు మాట్లాడుతూ చట్టాలపై విద్యార్థి దశ నుంచే అవగాహన పెంచుకోవాలని అన్నారు. 18ఏండ్లలోపు ఉన్న అమ్మాయిలను ఎవరైనా వేధింపులకు గురిచేస్తే ఫోక్సో యాక్టు ప్రకారం 20 ఏండ్ల జైలు శిక్ష విధించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో షీటీం సబ్ డివిజన్ ఇంచార్జ్ శేఖర్, న్యాయవాది మల్లేష్ యాదవ్, కోర్టు సిబ్బంది ప్రేమ్ కుమార్, ప్రిన్సిపల్ స్వాతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



యాదవ చారిటబుల్ ట్రస్ట్, కార్యవర్గం ఎన్నిక

# కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే బిసి రిజర్వేషన్స్ బిల్లు వెంటనే ఆమోదించాలి

### బిసి బిల్లుపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని జై భారత్ సామాజిక విప్లవ రణభేరి హర్షం
### జైభారత్ సామాజిక విప్లవ రణభేరి తీవ్రంగా ఖండిస్తున్నది
### ఖధిజ్ఞాసి డా ముప్పారం ప్రకాశంరాష్ట్ర కన్వీనర్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 31రిపబ్లిక్ న్యూస్**
అందోల్ నియోజకవర్గ జోగిపేట్ లో డా ముప్పారం ప్రకాశం మాట్లాడుతూఎంతో కాలంగా భారతదేశంలో వెనుకబడిన తరగతుల సంక్షేమం పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్రమైన నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తూనే ఉన్నాయని, ఈ సమస్య పరిష్కారానికి బీసీ రిజర్వేషన్ బిల్లు ఒక పరిష్కార మార్గమని, అంత ప్రాధాన్యత ఉన్న బీసీ బిల్లును కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం అంటే బీసీ సమాజం పట్ల చిత్తశుద్ధి లేకపోవడం అని జైభారత్ సామాజిక విప్లవ రణభేరి రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒక కమిషన్ వేసి, బిసి ల లెక్కలు 56శాతంగా లెక్కించి, అసెంబ్లీలో బిల్లు పెట్టి కేంద్రానికి పంపి, అలాగే సత్వర అమలు కోసం ఆర్డినెన్స్ తెచ్చి రాష్ట్ర గవర్నర్ కి పంపడాన్ని జైభారత్ సామాజిక విప్లవ రణభేరి రాష్ట్ర కమిటీ హర్షం వ్యక్తం చేస్తున్నది. బిసి బిల్లు అమలు చేయాల్సింది కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రపతి నిర్లక్ష్యం చేయడం తగదు. ఏ బిల్లు అయినా మూడు నెలల్లో క్లియర్ చేయాలనీ మన సుప్రీం కోర్టు సూచించినప్పటికీ కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అలసత్వం యావత్ దేశం మొత్తం గమనిస్తూనే విషయాన్ని కేంద్రం గుర్తించాలి. ఈ బిల్లును రాజకీయాలకు అతీతంగా, పార్టీలకు అతీతంగా మద్దతు ఇవ్వాల్సిన అవసరం ప్రస్తుతం మన దేశం ముందున్నది. నిష్పక్షపాతంగా అన్నీ పార్టీలు ఈ బిసి బిల్లు ఆమోదానికి మద్దతు ఇవ్వాల్సిందే.
ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా పశువులకు సైతం గణాంకాలు కల్గిన దేశంలో, భారత దేశ జనాభాలో సగానికి పైగా ఉన్నట్టువంటి ఒక సముదాయపు గణాంకాలను చేపట్టకపోవడన్ని జైభారత్ సామాజిక విప్లవ రణభేరి తీవ్రంగా ఖండిస్తూన్నది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బిసి సంక్షేమంపైన శ్రద్ధ చూపకపోవడం ముమ్మాటికి ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టుగా జై భారత్ సామాజిక విప్లవ రణభేరి భావిస్తుంది.
బీసీ బిల్లు రాష్ట్ర ప్రభుత్వాల ప్రయోజనాల కోసం మరియు రాజకీయ పార్టీల ప్రయోజనాల కోసం కాదని, ఇది కేవలం బీసీల సంక్షేమం కోసం అనే విషయాన్ని కేంద్రం గుర్తించాలని జైభారత్ సామాజిక విప్లవ రణభేరి డిమాండ్ చేస్తున్నది. ఇక ఏ మాత్రం అశ్రద్ధ చేయకుండా కేంద్ర ప్రభుత్వం వెంటనే బిసి బిల్లును ఆమోదించాలి. బిసి బిల్లును ఆమోదించడం అంటే యావత్ బిసి సమాజ అభివృద్ధిని కాంక్షించడమనే ఏకైక స్పృహతో వ్యవహరించాలని, బీసీ బిల్లు పై ఏమాత్రం కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన అది తీవ్రమైన దేశ సమస్యగా మారే ప్రమాదం ఉన్నదని జైభారత్ సామాజిక విప్లవ రణభేరి హెచ్చరిస్తుంది

# పంట నష్టంపై జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్కార్ కి వినతి పత్రాని అందజేసిన రైతులు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 31రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గంకల్హేర్ మండలం దేవునిపల్లి, మాసాన్ పల్లి గ్రామాల్లో భారీ వర్షాల వల్ల పంటలకు తీవ్ర నష్టం జరిగిందని కాంగ్రెస్ నాయకులు, రైతులు జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్కార్కు విన్నవించారు. చెరువు మత్తడిలు, కాలువలు కూడా దెబ్బతిన్నాయని తెలిపారు. దీనిపై స్పందించిన ఎంపీ సురేష్ శెట్కార్, పంట నష్టాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి బాధితులకు పరిహారం అందించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

# అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికలు జరిగేందుకు సహకరించండి :ఎంపీడీవో రమేశ్ బాబు

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 31రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గం కల్హేర్ మండలం లోప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని ఎంపీడీవో రమేశ్ బాబు అన్నారు. శనివారం ఎంపీడీవో కార్యాలయంలో రాజకీయ పార్టీల నాయకులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ముసాయిదా జాబితాని విడుదల చేశామని అభ్యంతరాలు ఉంటే తెలపాలన్నారు. మాజీ జడ్పీటీసీ నరసింహా రెడ్డి, బీజేపి, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మండల అధ్యక్షులు యెన్నం అనిల్ రెడ్డి, పోచయ్య, రాంసింగ్ పాల్గొన్నారు.



# సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సెప్టెంబర్ 1వ తేదీన ప్రజావాణి కార్యక్రమం జిల్లా కలెక్టర్

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 31రిపబ్లిక్ న్యూస్**
సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సెప్టెంబర్ 1వ తేదీన ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు కలెక్టర్ ప్రావీణ్య శనివారం తెలిపారు. ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు అధికారులు ప్రజల నుంచి నేరుగా వినతి పత్రాలు స్వీకరిస్తారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు



# సంగారెడ్డి జిల్లా లో పోలీస్ స్టేషన్ల ను పరిశీలించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 31రిపబ్లిక్ న్యూస్**
సంగారెడ్డి నియోజకవర్గంసదాశివపేట, కొండాపూర్ పోలీస్ స్టేషన్లను ఎస్పీ పరితోష్ పంకజ్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్లలోని రికార్డులను పరిశీలించి, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సదాశివపేట స్టేషన్లోని సీసీ కెమెరాలను కూడా తనిఖీ చేశారు. పెండింగ్ కేసులపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని ఎస్పీ సూచించారు



# చౌటకూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను అకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 31రిపబ్లిక్ న్యూస్**
పదవ తరగతిలో 100% ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని కలెక్టర్ ప్రావీణ్య ఆదేశించారు. చౌటకూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను అకస్మికంగా తనిఖీ చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ.. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని చెప్పారు. విద్యార్థులు, ఉపాధ్యాయులకు ఎఫ్ఎర్ఎస్ అటెండెన్స్ పక్కాగా అమలు చేయాలని పేర్కొన్నారు.

# ఓ బాధిత కుటుంబ ఆవేదన

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, నారాయణ ఖేడ్ ఆగస్టు 31రిపబ్లిక్ న్యూస్**
పులకుర్తి గ్రామానికి చెందిన అక్తర్ బేగం గారు కన్నీటి స్వరంతో మాట్లాడుతూ
“నా భర్త ఫకీర్ ముస్తఫా చిన్న టీ హొటల్ పెట్టుకుని మా కుటుంబాన్ని పోషించేవాడు. కానీ ఆరు నెలల క్రితం గుండెపోటుతో మమ్మల్ని వదిలి వెళ్లిపోయాడు. ఆయన మరణంతో నేను నలుగురు చిన్న ఆడపిల్లలతో రోడ్డున పడ్డాను.సొంత ఇల్లు లేక చిన్న రేకుల షెడ్డు వేసుకుని జీవిస్తున్నాం. ఆదాయం ఏమీ లేదు%ొ% చేనులో పని రాదని, ఎవరు పనికి కూడా పిలవడం లేదు. మా పిల్లల చదువు ఎలా పూర్తవుతుందో, రేపటి జీవితం ఎలా ఉంటుందో అన్న ఆలోచనలతో,బతుకుతున్నాం.ఎమ్మెల్యే , ప్రభుత్వం మా పరిస్థితిని గుర్తించి పిల్లల భవిష్యత్తు కోసం దయతో సహాయం చేయండి. ఇల్లు, పింఛన్, పిల్లలకు విద్యా సౌకర్యాలు కల్పిస్తే మా కుటుంబం తిరిగి నిలబడుతుంది.” అని విన్నవించారు.గ్రామ ప్రజలు కూడా ఈ సందర్భంగా మాట్లాడుతూ %–% “ఈ కుటుంబానికి ప్రభుత్వం వెంటనే సహాయం చేయాలి. లేకపోతే ఆడపిల్లల భవిష్యత్తు చీకటిలో మిగిలిపోతుంది” అని కోరారు.



# సమాచార శాఖలో ఆంజనేయులు సేవలు మరువలేనివి




**నంద్యాల, ఆగస్టు, 30( రిపబ్లిక్ న్యూస్) :-** సమాచార శాఖలో 32 సంవత్సరాల సుదీర్ఘకాలం పాటు పనిచేసిన ఫోటోగ్రాఫర్ కె.ఆంజనేయులు వారి సేవలు మరువలేనివని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి, జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ లు పేర్కొన్నారు.

శనివారం కలెక్టరేట్లోని సమాచార పౌర సంబంధాల శాఖలో పబ్లిసిటీ అసిస్టెంట్ (ఫోటోగ్రాఫర్) పదవీ విరమణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ, సమాచార శాఖ డిఐపిఆర్ఓ, వారి సిబ్బంది పాల్గొని విధి నిర్వహణలో ఆంజనేయులు అందజేసిన సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.... సమాచార శాఖలో ఎంతో బాధ్యతగా, నిబద్ధతతో విధులు నిర్వహించి, జిల్లాకు వచ్చే ప్రముఖులు, జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలకు విధిగా ఫోటో కవరేజ్ చేసి సక్రమంగా విధులు నిర్వహించడం అభినందనీయం అని పేర్కొన్నారు. అదే విధంగా ప్రభుత్వ ఉద్యోగంలో చేరే సమయంలో చాలా మంది ఎంతో ఉత్సాహంతో చేరుతారని కానీ పదవీ విరమణ సమయంలో నిస్పృహలకు గురిఅవుతారని.. అలాకాకుండా విధుల నిర్వహణలో చివరి రోజు వరకు సక్రమంగా విధులు నిర్వహించడంతో పాటు జిల్లా ఉన్నతాధికారుల మన్నలను పొందడం జరిగిందన్నారు.సమాచార శాఖ డిఐపిఆర్ఓ సిహెచ్.పురుషోత్తం మాట్లాడుతూ....సమాచార శాఖలో పబ్లిసిటీ అసిస్టెంట్ (ఫోటోగ్రాఫర్)గా 32 సంవత్సరాల పాటు ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఎంతో మంది ప్రముఖులు జిల్లా పర్యటనకు విచ్చేసిన సమయంలో ఎటువంటి ఒత్తిడి గురికాకుండా చాకచక్యంగా ప్రముఖుల ఫోటోలు తీసి శాఖకు గుర్తింపు తెచ్చేలా కృషి చేయడం జరిగిందన్నారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, ఇతర కార్యక్రమాలు గానీ బాధ్యతాయుతంగా, సమయస్ఫూర్తితో ఫోటో కవరేజ్ చేసి శాఖ విస్తృత సేవలు అందజేయడం జరిగిందన్నారు.

అనంతరం జిల్లా కలెక్టరు, జాయింట్ కలెక్టర్ వారు ఆంజనేయులు దంపతులకు పట్టు వస్త్రాలు, నంద్యాల జిల్లా ప్రతీకగా నిలిచే నంది విగ్రహాన్ని అందజేసి ఘనంగా సన్మానించారు. అలాగే సమాచార శాఖ డిఐపిఆర్ఓ సిబ్బంది ఆంజనేయులు దంపతులకు ఆత్మీయ సత్కారం చేశారు.కార్యక్రమంలో డిఆర్ఓ రాము నాయక్, కలెక్టరేట్ పరిపాలనాధికారి, రెవెన్యూ శాఖ, సమాచార శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాత్రికేయ గణపతిని దర్శించిన జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య



**కర్నూలు ప్రతినిధి ఆగస్టు 30(రిపబ్లిక్ న్యూస్)**కర్నూలు కలెక్టరేట్ ప్రాంగణంలోని సమాచార శాఖ మీడియా పాయింట్ నందు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు నిర్వహిస్తున్నటువంటి శేష నాగ గణపతిని కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా జెసి నవ్య మాట్లాడుతూ పాత్రికేయులు సమాచారాల సేకరణతో పాటు ఆధ్యాత్మికంగా గణనాథుని ఏర్పాటు చేసి పూజా కార్యక్రమాలు అన్నదాన కార్యక్రమాలు అలాగే పర్యావరణ హితాన్ని కోరుతూ మట్టి వినాయకుడిని స్థాపించి సమాజానికి మట్టి వినాయకుల ప్రాముఖ్యతను తెలియజేయడం అభినందనీయమన్నారు ఇలాగే ప్రతి సంవత్సరం ప్రజా సేవతో పాటు ఆధ్యాత్మిక సేవ చేస్తూ విలేకరుల ఐకమత్యాన్ని చాటి చెప్పాలని ఆ గణనాథుని ఆశీస్సులు ఎల్లవేళలా అందరికీ కలగాలని కోరారు ఈ కార్యక్రమంలో పాత్రికేయ గణపతి ఉత్సవ కమిటీ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మంజునాథ్ శ్రీనివాసులు,విద్యాసాగర్ రామకృష్ణ, ప్రసాద్, ఆసిఫ్, శ్రీనాథ్ అవినాష్ కిషోర్ విజయ్ తదితరులు పాల్గొన్నారు

# సెప్టెంబర్ 1 నుండి 14 వ తేదీ వరకు కళారాధన సాంస్కృతిక పోటీలు.

**- పాఠశాల విద్యార్థులకు మాతృభూమికి కళార్చన పోటీలు**

**- 14వ తేదీ ముగింపు ఉత్సవం ఎన్టీఆర్ పురపాలక టౌన్ హాల్లో**





**నంద్యాల, ఆగస్టు 30,(రిపబ్లిక్ న్యూస్):**నంద్యాల కళారాధన సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో, నంద్యాల ఐఎంఏ, లయన్స్ క్లబ్ సంయుక్త నిర్వహణలో , ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మక ,సంస్కృతి కమీషన్ (సాంస్కృతిక శాఖ) సహకారంతో,దేశ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని ప్రతి ఏటా పాఠశాల విద్యార్థులకు నిర్వహించే మాతృభూమికి కళార్చన సాంస్కృతిక పోటీలు సెప్టెంబరు 1వ తేదీ నుండి 14 వ తేదీ వరకు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ గత 24 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో 75 విభాగాలలో, సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ కేటగిరీలలో చిత్రపట విశ్లేషణ,లఘు చలనచిత్ర విశ్లేషణ, కవితా రచన,లేఖా రచన,కవితా గానం, పద్య పఠనం,సంస్కృత శ్లోకాల పఠనం, ఆంగ్ల రైమ్స్, కథ చెప్పడం, తెలుగు,హిందీ, ఆంగ్ల భాషలలో వ్యాసరచన మరియు వక్తృత్వం పోటీలు,చిత్రలేఖనం, క్విజ్, శాస్త్రీయ, జానపద, ఆధునిక నృత్య పోటీలు,పాటల పోటీలు,వాద్య సంగీతం,దేశభక్తి బృంద నృత్యాలు,ఏకపాత్రాభినయం, మూకాభినయం,వేషధారణ, మిమిక్రీ, వెంట్రిలాక్విజం, లఘు నాటికలు, తెలుగు, హిందీ ,ఆంగ్ల భాషలలో చక్కటి చేతి వ్రాత పోటీలు నిర్వహించి సెప్టెంబర్ 14 సాయంత్రం జరిగే ఉత్సవంలో బహుమతి ప్రదానం చేయడం జరుగుతుందని.ఈ పోటీలు విద్యార్థుల మానసిక వికాసానికి, వారిలో సామాజిక చైతన్యం కలిగించడానికి దోహదం చేస్తాయని అన్నారు. దేశభక్తి భావాలను పెంపొందించే ఉద్దేశంతో నిర్వహించే ఈ పోటీలలో అన్ని పాఠశాలల విద్యార్థులు పాల్గొనాలని కోరారు.పోటీల వివరాల పుస్తకాన్ని బాలాజీ కాంప్లెక్స్ లో ఉన్న కళారాధన కార్యాలయంలో ఇవ్వడం జరుగుతుంది. పోటీలో పాల్గొనేవారు పేర్లు కూడా అక్కడే నమోదు చేయించుకోవలసి ఉంటుంది. ఇతర వివరాలకు 8142962974, 6300715927, 7989627760 నంబర్లను సంప్రదించాలని కోరారు.కళారాధన అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ మధుసూదన్ రావు ,డాక్టర్ రవి కృష్ణ ల తో పాటు నిర్వాహక కార్యదర్సులు రవి ప్రకాష్, శ్రీకాంత్, రంగనాధ్, అన్నెం శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

# గణనాథుడి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి

**-జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**





**కర్నూలు ప్రతినిధి ఆగస్టు 30(రిపబ్లిక్ న్యూస్)** గణనాథుడి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు.శనివారం కర్నూలు సమాచార శాఖ కార్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పాత్రికేయ గణపతిని జిల్లా కలెక్టర్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గణనాథుని ఆశీర్వాదంతో ప్రజలందరూ ఆరోగ్యంగా,ఆనందంగా, సుఖశాంతులతో ఉండాలని కోరారు.అదే విధంగా జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా ముందుకు సాగాలని కలెక్టర్ ఆకాంక్షించారు.అనంతరం పాత్రికేయ ఉత్సవ గణపతి సమితి సభ్యులు కలెక్టర్ గారికి సన్మానం చేశారు. జిల్లా కలెక్టర్ తో పాటు సమాచార పౌర సంబంధాల శాఖ ఉప సంచాలకులు కె.జయమ్మ,పాత్రికేయ ఉత్సవ సమితి నాయకులు మంజునాథ్ యాదవ్, రామకృష్ణ,వెంకట సుబ్బయ్య,శ్రీనివాసులు, శ్రీనాథ్ రెడ్డి,అవినాష్ శెట్టి, గంగాధర్,ఇస్మాయిల్, ఆసిఫ్,రాఘవేంద్ర, మధు,పరమేష్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యం

**- నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ - ప్రతి శుక్రవారం "ఓపెన్ ఫోరం" కార్యక్రమం**



**కర్నూలు ప్రతినిధి ఆగస్టు 30(రిపబ్లిక్ న్యూస్)** నగర ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే నగరపాలక సంస్థ ప్రధాన లక్ష్యమని, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందడుగులు వేస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ అన్నారు. శుక్రవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో "ఓపెన్ ఫోరం" కార్యక్రమం నిర్వహించారు. వివిధ ప్రాంతాలకు చెందిన పలువురు పౌరులు ఎల్ఆర్యస్, నిర్మాణ అనుమతులు, అక్రమ నిర్మాణాలపై అర్జీలు సమర్పించారు. పలువురు సందేహాలను వ్యక్తం చేయగా, కమిషనర్ నివృత్తి చేశారు. కొన్ని సమస్యల పరిష్కారంలో జాప్యం జరుగుతోందని పౌరులు కూడా కమిషనర్ దృష్టికి తీసుకోరాగ, అక్కడిక్కడే పట్టణ ప్రణాళిక విభాగ అధికారులు, ప్లానింగ్ కార్యదర్శులను కారణాలు అడిగితెలుసుకున్నారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. కర్నూలు నగరంలోని ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా విని, తక్షణ పరిష్కారానికి చర్యలు చేపట్టేందుకు "ఓపెన్ ఫోరం" కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. పట్టణ ప్రణాళిక విభాగానికి సంబంధించి ప్రజల్లో తలెత్తుతున్న సమస్యలను నేరుగా విని తక్షణమే పరిష్కరించడమే ఈ ఫోరం ముఖ్య ఉద్దేశమన్నారు. పౌరులకు పట్టణ ప్రణాళిక విభాగానికి సంబంధించిన సమస్యలు ఏవైనా ఉంటే నేరుగా వచ్చి చెప్పవచ్చున్నారు. ప్రతి శుక్రవారం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని, ప్రజలు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తమ సమస్యలను ప్రజలు చెప్పాలని, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులను వెంటనే ఆదేశిస్తున్నానని తెలిపారు. నగర ప్రజల నుండి అందిన సూచనలు, ఫిర్యాదులు మున్సిపల్ పాలనలో మరింత పారదర్శకత పెంపుదలకు దోహదపడతాయని పేర్కొన్నారు. సమస్యల పరిష్కారం కోసం అధికారులు వేగవంతమైన సేవలు అందించాలని ఆయన స్పష్టం చేశారు.కార్యక్రమంలో సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, డిపిపి బి.వెంకటరమణ, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, సూపరింటెండెంట్ సుబ్బన్న, బిల్డింగ్ ఇంస్పెక్టర్లు, ప్లానింగ్ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# కళాకారులకు అండగా టీజీవి కళాక్షేత్రం

**-మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్**




**కర్నూలు ప్రతినిధి ఆగస్టు 30(రిపబ్లిక్ న్యూస్)**కళలను ప్రదర్శించే ప్రతి కళాకారుడికి టీజీవి కళాక్షేత్రం అండగా ఉంటుందని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. తెలుగు భాష ఉద్యమ పితామహుడు గిడుగు రామ్మూర్తి జయంతి సందర్భంగా, 24 గంటల పాటు ఏకధాటిగా సాగే ఏకపత్రాభినయ పోటీలను ఆయన ఈరోజు టీజీవి కళాక్షేత్రంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్విరామ ఏకపాత్రుల పోటీలు ఏకధాటిగా 24 గంటలు నిర్వహించటం తెలుగు రంగస్థల చరిత్రలో టీజీవి కళాక్షేత్రం పేరు నిలిచిపోతుందని అన్నారు. ఇంతవరకు ఎక్కడ జరగని, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ లో నమోదు కానున్న పోటీలను మన కళాక్షేత్రంలో నిర్వహించడం ఎంతో అభినందనీయమని టీజీ వెంకటేష్ అన్నారు. రోజురోజుకు ప్రాచీన కళల పట్ల ఆదరణ తగ్గుతుందని దీన్ని పెంపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కళల ప్రదర్శనకు అవసరమైన అన్ని హంగులతో టీజీవి కళాక్షేత్రాన్ని తీర్చిదిద్దామని దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులకు విద్యార్థి దశనుండే కలల పట్ల ఆసక్తి పెంచుకునేలా పాఠశాలల యాజమాన్యాలు కృషి చేయాలని టీజీ వెంకటేష్ కోరారు. కళాక్షేత్రం అభివృద్ధి చెందినప్పటినుంచి ఎన్నో అవార్డులు వస్తున్నాయని, ఇప్పుడు సరి కొత్తగా తెలుగు బుక్ ఆఫ్ రికార్డు సాధించేందుకు కృషి చేస్తున్న ప్రతి కళాకారుడు అభినందనీయులని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పారిశ్రామిక వ్యక్తి బీవి రెడ్డి, మాంటిసోరి విద్యాసంస్థల అధినేత కేవీఎన్ రాజశేఖర్, రవీంద్ర విద్యా సంస్థల అధినేత జి పుల్లయ్య, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ చైర్మన్ వెంకటాచారి, టీజీవి కళాక్షేత్రం అధ్యక్షులు పత్తి ఓబులయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఆటో బోల్తా – ఒకరి మృతి, మరొకరికి తీవ్ర గాయాలు

**- బాధిత కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేసిన సిపిఐ పార్టీ**







**బనగానపల్లె ఆగస్టు 30 రిపబ్లిక్ (న్యూస్)** నంద్యాల జిల్లా బనగానపల్లె మండలం యాగంటి నుండి మద్దిలేటి స్వామి వెళ్లే ఘాట్ రోడ్ పై ఆటో అదుపుతప్పి బోల్తా పడి ఒకరు మృతి చెందిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. కడప జిల్లా జమ్మలమడుగు మండలం పెద్దముడియం గ్రామానికి చెందిన కుటుంబ సభ్యులు మద్దిలేటి స్వామి ఆలయానికి వెళ్తుండగా కటకమానికుంట ఘాట్ ఎక్కే క్రమంలో ఆటో వెనక్కి వస్తూ ఉండడంతో డ్రైవర్ బ్రేక్ వేయడంతో అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో ఆటోలో ఉన్న శివమ్మ (68) అనే వృద్ధురాలు మృతి చెందగా మరో ఒకరికి గాయాలు కావడం జరిగింది. విషయం తెలుసుకున్న బనగానపల్లె పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని బనగానపల్లె ఏరియా ఆసుపత్రి తరలించారు. అనంతరం బనగానపల్లె ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను సిపిఐ మండల కార్యదర్శి శివయ్య,జిల్లా సమితి సభ్యులు సుబ్బారెడ్డి పరామర్శించి బాధిత కుటుంబానికి 20 లక్షలు నష్ట పరిహారం చెల్లించాలని సిపిఐ పార్టీ తరపున ప్రభుత్వానికి డిమాండ్ చేసారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888



# బ్రహ్మం గారి కాలజ్ఞానం నిజమౌనా?
# వింతదూడ జననం



**చౌడేపల్లి ఆగష్టు 30 రిపబ్లిక్ న్యూస్ :** మండలంలోని శెట్టిపేట గ్రామ పంచాయతీ, మేకలచిన్నేపల్లి కి చెందిన మునస్వామి రాజు పొలం వద్ద తను పోషిస్తున్న తరుపు దూడ శనివారం ఉదయాన్నే పెయ్య దూడకు జన్మ నిచ్చింది. ఐతే సదరు పెయ్యదూడ వింతగా పుట్టడం విశేషం. ఐతే సదరు దూడకు గోపురం వీపుపైన పుట్టడంతో అందరూ ఆశ్చర్యం పొందారు. ఐతే మునస్వామి రాజు వాళ్ళ కుటుంబం గత కొంతకాలం గా వీరాంజనేయ స్వామి ఆలయం ఏర్పాటుచేసి అక్కడ పూజలు నిర్వహించేడివారు. స్వామివారి కృపాకటాక్షాలు మాపై చూపి ఆ దేవుడే ఇటువంటి దూడను మా ఇంట పుట్టించాడని వారువాపోయారు. ఈ విషయం ఈ నోటా ఆనోటా పాకి మండలం అంతా వ్యాపించినది.వింత దూడను చూడడానికి ప్రజలు తండోపతండోలుగా వస్తున్నారు. బ్రహ్మం గారి కాలజ్ఞానం వలన ఈ విధంగా జరుగుతుందని ప్రజలు ఆ నోట ఈ నోట అనుకుంటున్నారు. ఇటువంటి వింత దూడలు గతంలో కూడా చౌడేపల్లి మండలంలో చాలా చోట్ల జన్మించాయి. ఈమధ్య కాలంలో గడ్డం వారి పల్లి గ్రామపంచాయతీ పెద్ద కమ్మపల్లి గ్రామంలో కూడా వింత దూడ జన్మించినది.అయితే సదరు దూడకు నుదిటిన నామాలు పుట్టుకొచ్చాయి. ఇటువంటి వింతలు మన చుట్టుపక్కల జరుగుతుండడంతో బ్రహ్మంగారి కాలజ్ఞానం ద్వారా ఈ విధంగా జరుగుతున్నాయని ప్రజలు వాపోతున్నారు.

## తెలుగుదేశం పార్టీ నాయకులు లక్ష్మణ రాజు (పతి రాజు) జన్మదిన వేడుకలు



**చౌడేపల్లి ఆగస్టు 30 రిపబ్లిక్ న్యూస్**
చౌడేపల్లి మండలం లోని తెలుగుదేశం పార్టీ నాయకుడు లక్ష్మణ్ రాజు (పతి రాజు) జన్మదిన సందర్భంగా ఆయన అభిమానులు, తెలుగుదేశం పార్టీ నాయకులు చౌడేపల్లి బస్టాండ్ నందు వేడుకలు నిర్వహించారు. బానిసంచ పేల్చి, కేక్ కట్ చేసి తర్వాత అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సింగల్ విండో అధ్యక్షులు హరి రాయల్ మాట్లాడుతూ మంచితనానికి మారిపేరుగా ఉన్న పతిరాజు గారు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, శ్రీ బోయకొండ గంగమ్మ తల్లి ఆశీస్సులు ఆయనకి ఎల్లాప్పుడూ ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్తీక్ మురళీధర్, నారాయణరాజు, సాగర్,నాగభూషణం, కొత్తఇండ్లు మురళిరాజు, బోయకొండ శివ, ఫణి మురళీధర్, కొలింపల్లి గణేష్, రాఖి,నరేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు, లక్ష్మణ్ రాజు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## చిత్తూరు జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుధారాణి ఆకస్మిక తనిఖీ
### గుడిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరిశుభ్రత, సేవలపై దృష్టి





**కుప్పం రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 30** చిత్తూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి.టి. సుధారాణి శనివారం కుప్పం నియోజకవర్గంలోని గుడిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా వైద్యసిబ్బందితో మాట్లాడిన ఆమె, ఆసుపత్రి సేవలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఆసుపత్రి పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని, రోగులకు స్నేహపూర్వక వాతావరణంలో వైద్య సేవలు అందించాలని ఆమె సూచించారు. రోగుల రికార్డులను సమయానికి నమోదు చేసి, ఓపీ సెన్సస్‌ను క్రమం తప్పకుండా అప్‌డేట్ చేయాలని ఆదేశించారు. అదేవిధంగా, క్షేత్రస్థాయి సిబ్బందిపై ఎప్పటికప్పుడు మానిటరింగ్ కొనసాగించాలని, ఆరోగ్యశాఖ అందిస్తున్న అన్ని రకాల అప్లికేషన్లలో సమాచారాన్ని 100 శాతం అప్‌లోడ్ చేసి పూర్తి చేయాలని డాక్టర్ సుధారాణి స్పష్టం చేశారు. ఈ తనిఖీ కార్యక్రమంలో డివిజనల్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ప్రవీణ, స్థానిక వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## రాజ్యాంగం ద్వారా కల్పించబడిన పౌర హక్కుల పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి: తాహసిల్దార్ పార్వతి



**చౌడేపల్లి ఆగస్టు 30 రిపబ్లిక్ న్యూస్**
ప్రతి పౌరుడు తమ హక్కులను తెలుసుకొని వాటిపై అవగాహన కలిగి ఉండాలని తహసిల్దార్ పార్వతి అన్నారు. చౌడేపల్లి మండలం లోని పందిళ్ళపల్లి గ్రామపంచాయతీ, బాలసముద్రం గ్రామంలో శనివారం పౌర హక్కుల దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా తహసిల్దార్ పార్వతి మాట్లాడుతూ ఎప్పుడైనా, ఎక్కడైనా పౌర హక్కులకు భంగం కలిగిన, అవతల వ్యక్తులు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ప్రతి పౌరుడు హక్కుల్ని కాపాడుకోవడం కోసం కృషి చేయాలని, అలాగే ప్రతి పౌరుడు చట్టం గురించి తెలుసుకొని, తమ హక్కులను కాపాడుకోవాలని తహసిల్దార్ అన్నారు. అలాగే తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మాదిరాజ ప్రదీప్ రాజు మాట్లాడుతూ మండలంలో ఎక్కడైనా ఎస్సీ ,ఎస్టీ సమస్యలు ఉంటే అధికారం దృష్టికి తీసుకుని రావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కదిరప్ప, నాయకులు నారాయణరాజు, పంచాయతీ కార్యదర్శి మోహన్, వెల్ఫేర్ అసిస్టెంట్ హరి, గ్రామ రెవెన్యూ అధికారి మల్లికార్జున రెడ్డి మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

## పెట్రోల్ పోసుకొని నిప్పు పెట్టుకున్న మహిళ మృతి

**చౌడేపల్లి ఆగస్టు 30 రిపబ్లిక్ న్యూస్**
చౌడేపల్లి మండలంలోని పెద్ద ఎల్లకుంట్ల గ్రామానికి చెందిన లీలావతి అలియాస్ నాగమణి (40) పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్న మహిళ మృతి చెందిందని ఎస్ఐ నాగేశ్వరరావు తెలిపారు. ఈనెల 29న గ్రామానికి సమీపంలో పాడుపడ్డ దేవాలయం వద్ద పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకుంది. కుటుంబ సభ్యుల ఆమెను మదనపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తర్వాత తిరుపతి రియాకర్ నుంచి అక్కడి చికిత్స పొందుతున్న లీలావతి అలియాస్ నాగమణి ములికి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు కుమారులు ఉన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నాగేశ్వరరావు వివరించారు.

## శ్రీకాశివిశ్వేశ్వరస్వామి ధ్వజస్తంభం ఏర్పాటు



**పుంగనూరు ప్రతినిధి 30 ఆగస్టు రిపబ్లిక్ న్యూస్**
పుంగనూరు పట్టణంలోని శ్రీకాశివిశ్వేశ్వరస్వామి ఆలయంలో ఈవో కమలాకర్ ఆధ్వర్యంలో శనివారం నూతన ధ్వజస్తంభం ఏర్పాటు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు బాలసుబ్రమణ్యం, రాములు ధ్వజస్తంభ పనులకు పూజలు చేశారు. సుమారు రూ.4 లక్షల ఖర్చు చేసి ఇత్తడి తొడుగుతో ఈ ధ్వజస్తంభం ఏర్పాటు చేశారు. భక్తులకు స్వామివారి దర్శనం కల్పించి, తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

## 31న ఉర్దూకవిత పారాయణం



**పుంగనూరు ప్రతినిధి 30 ఆగస్టు రిపబ్లిక్ న్యూస్**
పుంగనూరు మండలంలోని దారుల్‌హుదా కళాశాలలో ఆదివారం సాయంత్రం ఉర్దూకవిత పారాయణం నిర్వహిస్తున్నారు. మహమ్మద్‌ప్రవక్త జన్మించి 1500 ఏళ్లు పూర్తి అవుతున్న సందర్భంగా ముస్లిం వక్తలు , పాండిత్య కవులచే ఉర్దూపారాయణం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లింలు పాల్గొని, మహమ్మద్‌ప్రవక్త సూక్తులను ఆచరించాలని , కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు.

## దోమలు, కుక్కల బెడదను నివారించండి




**పుంగనూరు ప్రతినిధి ఆగస్టు 30 రిపబ్లిక్ న్యూస్**
పుంగనూరుపట్టణంలో ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న దోమలు, కుక్కల బెడదను నివారించేందుకు చర్యలు తీసుకోవాలని, ప్రజల ఆరోగ్యం పట్ల అధికారులు జాగ్రత్తలు వహించాలని మున్సిపల్ చైర్మన్ అలీమ్‌బాషా అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం కమిషనర్ మధుసూదనరెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు త్యాగరాజు, కైరున్నిసా లు మాట్లాడుతూ పట్టణంలో కుక్కలు, దోమల బెడద తీవ్రంగా ఉందని, వీటిని నివారించాలని కోరారు. అలాగే ప్రతినెల సమావేశాలు నిర్వహించాలని సూచించారు. అజెండాలోని అంశాలను ఏకగ్రీవంగా ఆమోదిస్తున్నట్లు ఆయన తెలిపారు. చైర్మన్ మాట్లాడుతూ సమావేశాలను ప్రతి నెల నిర్వహించి, సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. అలాగే పట్టణంలో పారిశుద్ధ్య కార్యక్రమాలను పటిష్టపరచి, ఫాగింగ్ చేపడుతామన్నారు. మంచినీటిలో క్లోరినేషన్ చేసి నీటిని సరఫరా చేసి అధికారులను ఆదేశించామని , ప్రజల ఆరోగ్యాన్ని ఎల్లప్పుడు కాపాడుతామని తెలిపారు. కమిషనర్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కుక్కల నివారణకు చర్యలు చేపడుతామన్నారు. దోమల నివారణకు ప్రతి రోజు ఫాగింగ్ చేస్తామని హామి ఇచ్చారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్లు నాగేంద్ర, సిఆర్.లలిత, డీఈఈ మహేష్, టీపిఎస్ జగదీశ్వర్‌రెడ్డి, ఆర్ఐలు నరేంద్రరాజు, నాగరాజు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు రుపేష్‌కుమార్, మునివెంకటప్ప తదితరులు పాల్గొన్నారు.

## బాలికల వసతి గృహ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎంఎల్ఏ అమర్నాథ్ రెడ్డి






**బైరెడ్డిపల్లి,ఆగస్టు 30 రిపబ్లిక్ న్యూస్!**
బైరెడ్డిపల్లి మండలంలోని కమ్మనపల్లి నందుగల ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ బాలికల గురుకుల పాఠశాలలో శ్రీ లక్ష్మీ ప్రసాద్ ఛారిటీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్ సొసైటీ ఆమోదంతో సుమారు రెండు కోట్ల రూపాయలతో నిర్మించనున్న బాలికల వసతి గృహ నిర్మాణానికి పలమనేరు ఎంఎల్ఏ అమర్నాథ్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా స్కూల్ అభివృద్ధి కమిటీ ఆయనకు ఘనంగా స్వాగతం తెలిపారు.అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగం అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వం నూతన విద్యా విధానాన్ని సమర్థవంతంగా అమలు చేస్తుందన్నారు.పలమనేరు ప్రాంతాన్ని ఎడ్యుకేషనల్ హబ్ గా చేయాలని ఈ ప్రాంతానికి అన్ని అనుకూలతలు ఉన్నాయని యువగలం పాదయాత్రలో ఈ విషయంపై ప్రస్తుత విద్యాశాఖ మంత్రి నార లోకేష్ తో చర్చించడం జరిగిందన్నారు.ప్రతి ఒక్కరూ సమాజ శ్రేయస్సు కోసం కృషిచేయాలని పిలుపునిచ్చారు.పాఠశాల వసతి గృహ నిర్మాణానికి ముందుకొచ్చిన లక్ష్మీ ప్రసాద్ ఛారిటీ ఫౌండేషన్ ట్రస్ట్ నిర్వాహకులను ఆయన అభినందించారు.అనంతరం పాఠశాల విద్యార్థుల సౌకర్యార్థం డ్రిల్ చేయించిన బోర్ మోటర్ను ఆయన ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఏపీఆర్ఈఐ సొసైటీ సెక్రటరీ మస్తానయ్య, పాఠశాల ప్రిన్సిపాల్ సుమిత్ర, మరియు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కిషోర్ గౌడ్,ప్రధాన కార్యదర్శి సుబ్రమణ్యం శెట్టి, సింగిల్ విండో చైర్మెన్ నాగరాజు,మండల యూత్ లీడర్ ఆలూరు రాజేష్,శ్రీ లక్ష్మీ ప్రసాద్ ఛారిటీ ఫౌండేషన్ నిర్వాహకులు వంశిధర్,సత్య,మండల టీడీపీ నాయకులు,కార్యకర్తలు, పాల్గొన్నారు.

# కుప్పానికి హంద్రీ-నీవా జలాలు

### ఆర్టీసీ బస్సులో మహిళలు, రైతులతో కలిసి ప్రయాణించిన సీఎం
### ఉచిత బస్సు పథకంపై మహిళల హర్షం, నీళ్లు రావడంపై రైతుల ఆనందం
### పాత అసెంబ్లీ వీడియోలు ప్రదర్శించి వైసీపీ తీరును ఎండగట్టిన చంద్రబాబు
### కుప్పం బ్రాంచ్ కెనాల్ విస్తరణ పనుల పైలాన్‌ను ఆవిష్కరించిన సీఎం
### నీటి ప్రవాహాన్ని ప్రజలకు లైవ్‌లో చూపాలని అధికారులకు ఆదేశం



**కుప్పం ఆగస్టు 30 రిపబ్లిక్ న్యూస్**
దశాబ్దాల నిరీక్షణకు తెరదించుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు తన సొంత నియోజకవర్గమైన కుప్పానికి కృష్ణా జలాలను తీసుకువచ్చి చారిత్రక ఘట్టాన్ని ఆవిష్కరించారు. హంద్రీ-నీవా జలాలు తొలిసారిగా కుప్పం బ్రాంచ్ కెనాల్‌కు చేరిన సందర్భంగా ఆయన నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించి, స్థానిక ప్రజల ఆనందంలో పాలుపంచుకున్నారు. ఈ పర్యటనలో భాగంగా సామాన్యుడిలా ఆర్టీసీ బస్సులో ప్రయాణించడం, ప్రజలతో మమేకం కావడం, గత ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపడం వంటి అంశాలు ప్రధానంగా నిలిచాయి.

**1. ఆర్టీసీ బస్సులో ప్రజలతో మమేకం**
తన పర్యటనను వినూత్నంగా ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, కుప్పంలోని తన నివాసం నుంచి ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. 'స్త్రీ శక్తి' పథకంలో భాగంగా మహిళలు, రైతులతో కలిసి ఆయన బస్సులో ప్రయాణిస్తూ వారి సమస్యలు, అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఉచిత బస్సు సౌకర్యం ఎలా ఉందని మహిళలను ఆరా తీయగా, వారు ఎక్కడికి వెళ్లాలన్నా ఇప్పుడు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉచితంగా ప్రయాణిస్తున్నామని సంతోషం వ్యక్తం చేశారు. "హంద్రీ-నీవా నీళ్లు తొలిసారి మన కుప్పానికి వచ్చాయి, కాలువల్లో నీళ్లు చూశారా? చెరువులు నిండాయా?" అని రైతులను అడిగి తెలుసుకున్నారు. దశాబ్దాల తర్వాత కృష్ణమ్మ కుప్పం గడ్డపై అడుగుపెట్టడం చాలా ఆనందంగా ఉందని రైతులు, మహిళలు ముఖ్యమంత్రికి తెలిపారు.

**2. జలహారతి.. పడవలో చెరువు పరిశీలన**
కుప్పం బ్రాంచ్ కెనాల్ వద్దకు చేరుకున్న చంద్రబాబు, కృష్ణా జలాలకు శాస్త్రోక్తంగా పూజలు చేసి జలహారతి ఇచ్చారు. ఇదే సమయంలో కుప్పం నియోజకవర్గంలోని 60కి పైగా గ్రామాల్లో ప్రజలు ఏకకాలంలో జలహారతులు పట్టి తమ సంతోషాన్ని చాటుకున్నారు. అనంతరం, బహిరంగ సభకు హాజరయ్యే ముందు ఆయన పడవలో పరమ సముద్రం చెరువులోకి వెళ్లి నీటిమట్టాన్ని, చెరువు పరిస్థితిని స్వయంగా పరిశీలించారు.

**3. అభివృద్ధి పనులకు శ్రీకారం, అధికారులకు ఆదేశాలు**
ఈ పర్యటనలో భాగంగా హంద్రీ-నీవా కాలువ విస్తరణ పనుల పైలాన్‌ను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. అనంతరం కాలువ వద్ద ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. రిజర్వాయర్లలోకి నీరు ఎలా చేరుతోంది, ప్రవాహాలు ఏ విధంగా వస్తున్నాయనే విషయాలను సీసీ కెమెరాల ద్వారా ప్రజలకు లైవ్‌లో చూపించే ఏర్పాట్లు చేయాలని సూచించారు. నీటి విలువ, ప్రభుత్వం పెడుతున్న ఖర్చు, ఎంత వేగంగా నీటిని తరలించామనే విషయాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు లైవ్ డెమాన్‌స్ట్రేషన్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మొత్తంగా ఈ పర్యటన కుప్పం ప్రజలలో కొత్త ఉత్సాహాన్ని నింపింది.

